ప్రముఖ మాస పత్రిక
భారతి
చదవండి

ఉదయం శని

విజయవాడ
బుధవారం
3—1—1975
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. No. 49

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 61
సంచిక : 260
పుటలు : 6
వెల : 25 పైసలు

32121 9

P. M రవికుమార్
జననం : 26—1—1951 శుక్ర,
మరణం 3—1—74
రవి! ఎప్పుడూ నవ్వుతూ, అందరినీ నవ్విస్తూ ఎక్కడికో వెళ్లిపోయావ్!
నివాళులుగా, నీఆత్మశాంతికై సదాప్రార్థిస్తాం
అమ్మా - నాన్న,
మిత్రులు, కుటుంబ సభ్యులు.

75-76రాష్ట్రప్రణాళిక పెట్టుబడి రు145 కోట్లు: ప్రణాళికాసంఘం సిఫార్సు: ఆర్థిక మంత్రి వెల్లడి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 2 : ఆంధ్ర ప్రదేశ్‌కు 1975—76 సంవత్సరం ప్రణాళికకు రు. 145.19 కోట్లు పెట్టుబడిని ప్రణాళికా సంఘం సిఫార్సు చేసింది.

రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ సిదతు రంగారెడ్డి నేటి ఉదయం ఇక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడిస్తూ, విద్యుచ్ఛక్తి పథకాలు మరో రు. 26.50 కోట్లు పెట్టుబడిని ప్రణాళికా సంఘం సలహాదారు సిఫార్సు చేశారని కూడా తెలిపారు. అయితే రాష్ట్ర ప్రభుత్వ, ప్రణాళికా సంఘ ప్రతినిధులు మరికొంత చర్చ జరిపిన తర్వాత ఈ విషయంపై నిర్ణయం తీసుకుంటారు. ఈ చర్చలకుగాను ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, ఆర్థిక మంత్రి శ్రీ రంగారెడ్డి ఈనెల 20 న ఢిల్లీ వెడతారు.

75—76 కు రు. 189.84 కోట్లు పెట్టుబడితో రాష్ట్ర ప్రభుత్వం ముసాయిదా ప్రణాళికను సమర్పించిందని శ్రీ రంగారెడ్డి తెలిపారు. వర్తమాన సంవత్సరం 74—75 ప్రణాళిక సవరించబడిన పెట్టుబడి రు. 142.33 కోట్లు.

నీటి పారుదల, విద్యుచ్ఛక్తి రంగాలలో పెద్ద ఎత్తున పనులు జరగవలసి ఉన్నందున, 75—76 లో ఈ రంగాలలో హెచ్చు మొత్తాన్ని ఖర్చుచేయవలసి ఉంటుంది. వర్తమాన సంవత్సరంలో నీటి పారుదలకు రు. 37.65 కోట్లు కేటాయించగా, 75—76 లో రు. 44.60 కోట్లు, విద్యుచ్ఛక్తికి 74—75 లో రు. 49.84 కోట్లు కేటాయించగా 75—76 లో రు. 81.65 కోట్లు కేటాయించారు. ప్రస్తుతం కనిపించే వనరులను పరిశీలించి, వార్షిక ప్రణాళికకు రు. 145.19 కోట్లు పెట్టుబడిని ప్రణాళికా సంఘం సలహాదారు సిఫార్సు చేశారు

75—76 ప్రణాళికకు లభ్యమయ్యే వనరులను రు. 131.36 కోట్లుగా ఎదింపు వేసినట్లు ఆర్థికమంత్రి చెప్పారు. దీనిలో కేంద్ర సహాయం రు. 48.75 కోట్లు. వర్తమాన సంవత్సరంలో కూడా కేంద్రం ఇంతే సహాయం చేసింది. ప్రణాళిక పెట్టుబడి హెచ్చింపు దృష్ట్యా కేంద్ర సహాయాన్ని పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. కాని ఈ విధంగా దామాషా హెచ్చింపునకు ప్రణాళికా సంఘం అంగీకరించలేదు.

ఆర్. టి. సి. కి రు 12.21 కోట్లు వరకు పరిధిని, రిజర్వుబ్యాంకు బుణాలకు రు 1 కోటి, గృహ నిర్మాణం మొదలైనటి సరళరా పథకాలకు జనతీమా సంస్థ బుణాలు, ప్రజా బుణాల క్రింద రు 7.37 కోట్లు పరిగణనలోకి తీసుకున్నారు. ఈ రు. 20.58 కోట్లు మొత్తాన్ని ప్రణాళికలో పొందు పరచవలసి ఉంది. ఇతర రంగాలకు వర్తమాన సంవత్సరం పెట్టుబడులపై కొన్ని సందర్భాలలో స్వల్పంగా హెచ్చిస్తే, 75—76 ప్రణాళిక పెట్టుబడి రు 189.84 కోట్లు అవుతుంది. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం 75—76కు యీ పెట్టుబడితో, ఒక ముసాయిదా ప్రణాళికను రూపొందించి ప్రణాళికా సంఘానికి సమర్పించింది. ఈ ప్రణాళికలో ప్రధాన కేటాయింపులు ఇవి : వ్యవసాయానికి, తత్సంబంధమైన పథకాలకు రు. 15.32 కోట్లు. నీటిపారుదల, విద్యుచ్ఛక్తి అభివృద్ధికి రు 126.05 కోట్లు, పరిశ్రమలు ఖనిజాలకు రు 4.70 కోట్లు, రవాణా,కమ్యూనికేషన్‌లు రు 15.36 కోట్లు, సామాజిక, సాంఘికసేవా పథకాలకు రు 27.50 కోట్లు.

నీటిపారుదల, విద్యుచ్ఛక్తి పథకాలకు కేటాయింపు రు 126.05 కోట్లలోను ఇరిగేషన్ ప్రాజెక్టులకు రు 44.60 కోట్లు, విద్యుచ్ఛక్తి పథకాలకు రు 81.45 కోట్లు విభజించారు. దీనిలో నీటి పారుదల క్రింద నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు రు 12 కోట్లు. పోచంపాడు ప్రాజెక్టుకు రు 19 కోట్లు, తుంగభద్ర ప్రాజెక్టు ఎగువ కాలువదశకు రు2.40 కోట్లు, గోదావరి బరాజుకు రు 3 కోట్లు, మధ్యతరహా ఇరిగేషన్ పథకాల కొనసాగింపునకు రు2.40 కోట్లు, మురుగు పారుదల, వరద నిరోధపథకాలకు రు 3.50 కోట్లు, దర్యాప్తు, ఎరిశోధనకు రు 0 30కోట్లు కేటాయించారు

ప్రణాళిక ముసాయిదాలో విద్యుత్ రంగం క్రింద శ్రీశైలం ప్రాజెక్టుకు రు 19 కోట్లు, దిగువ సీలేరు జల విద్యుత్ ఎదకానికి రు 15 కోట్లు, నాగార్జునసాగర్ పంపింగ్ స్కీమ్ పథకానికి రు 4

ఏజెంట్లు కావలెను

ఆధునికమైన వస్త్రింగులకు మరియు సూటింగులకు తమ విరామసమయములో కమీషన్ పద్ధతిపైన, ఆర్డర్లుపొందుటకు ఏజెంట్లు, కావలెను. ఉచితంగా సంపబడు శాంపిల్సుకు వ్రాయండి.
Saroj Textile Mills Ludhiana

సవరణ

తేది 1—1—75 ఆంధ్రపత్రిక 6 వ పేజీలోని లక్ష్మి ఏజన్సీస్ వారి ప్రకటనలో (1) మూడవలైనులో 'వారి' అను దానిని "ఎరికి" అనియు (2) 6వ లైనులో N.P.K. 7: 10: 2అను దానిని N.P.K.7:10:12 అనియు సవరించి చదువుకొనవలెను.

వేలం ప్రకటన

జి.పాపయ్యశెట్టి బానిచంద్‌జెయిన్, పాన్‌బ్రోకర్, నెం 4/120బజారువీధి, పుత్తూరు, లైసెన్స్ నెం. 6/70 పిరిదద్దకు కుదువపుంచిన నగలు వాయిదా పోయినప్పటికిన్ని వానను తీసుకొనిపోని కుదువనగలను పుత్తూరు బజారువీధి నెం4/120అంగడిదద్ద 18—1—75తేదీన ఉదయం10గంటలనుండి వాచే బహిరంగముగా వేలం వేయబడును—చటుకల శ్రీరాములుశెట్టి ప్రభుత్వము అనుమతించిన యేలందారు, నెం.12—6—144 బజారువీధి, చిత్తూరు

ల్యాండు సీలింగు చట్టము రూల్సు

1—1—75తేదీనుండి సీలింగు చట్టం అమలులోనికి వచ్చును. అప్పటి నుండి 30 రోజులలో ట్రిబ్యునల్‌కు డిక్లరేషనులు దాఖలు చెయ్యాలి తెలుగులో వ్రాయబడిన పుస్తకం G. O. M S 44 Education 16—1—74న అచ్చయినది పుస్తకం వెల రూ 5/-లు రూల్సు ఫారములు వెల రూ. 4/-లు సి.పి.చార్జి అదనము రచయిత అడ్వకేట్ మాని వెంకటరమణ, B A BL అడ్వొకేటు, పేరేపేటు, కాకినాడ—1

అమ్మకము

కెర్రీ డైరీ ఫారం— నాగులదేవుపాడు పై ఫారములో నున్న కెర్రీ, హోలెస్టైన్, గరువ్వీ, బ్రదర్ సంకర జాతి ఆవులు, పెయ్యలు, కెర్రీ ఆంబోతుతో సహా మరుగు ముప్పై (30) అమ్మకమునకు గలవు. మొత్తముగా కొనవలసినవారికి ప్రాధాన్యత ఇవ్వబడును కావలసిన వారు స్వయముగానాంప ఉపయోగించు రూటు ఏలూరునుండి జంగారెడ్డి గూడెం రూటులో 6వమైలు నాగులదేవుపాడు అడ్డరోడు రావులపల్లి మదనమోహనరావు, పెదవేగి (పోస్టు) వయా గోనూపాలెం, ఏలూరు తాలూకా, వ. గో జిల్లా

ఆల్ ఇండియా రేడియో మద్రాసు

విశాఖపట్నంవద్ద పైపు I స్టూడియో భవనము మరియు ఇతర అనుబంధిత నిర్మాణములు, ఎస్ హెచ్ సెక్యూరిటీ ఫెన్సింగ్ నిర్మించుటకు సీలు చేసిన కొండర్లు తేది 16—1—75 నాడు సాయంత్రం 3 గంటల వరకు కోరబడుచున్నవి. మదారు విలువ రు. 43,710. ధరావత్తు సొమ్ము రు. 1093/—

షరతులు మరియు కొండరు ఫారములు రు. 5/—చెల్లించి అసిస్టెంట్ ఇంజనీరు, ఆల్ ఇండియా రేడియో, విజయవాడ/ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఆల్ ఇండియా రేడియో, మద్రాసు వారినుండి తేది 14—1—75 వరకు పొందవచ్చును.

davp 691/(248)74

కాకినాడ మునిసిపాలిటి

కాకినాడ మునిసిపాలిటిలో మోటరు మెకానిక్ పుద్యోగమునకు అర్హతలుగల అభ్యర్థులనుండి దరఖాస్తులను కోరబడుచున్నవి. జీతం స్కేలు రు.90—6—150—7—192. అభ్యర్థులు 30 సంవత్సరములను లోపు వయసు కలిగియుంటు పీటర్లు మరామతులు చేయుటలో ఎదు సంవత్సరములకు తక్కువ లేకుండా అనుభవము పొందియుండవలెను. ఈ ఉద్యోగమునకు వుండవలసిన అర్హతలు ఈ క్రింద తెలియవర్చబడ్డవి.

(1) (ఎ) మద్రాసు ప్రభుత్వంచే హెడ్ వాటర్ వర్క్సు ఫిట్టరుగా జారీచేయబడిన కాంపిటెన్సి సర్టిఫికేటు — లేదా (బి) 1939 కి పూర్వము గవర్నమెంటు స్కూల్ ఆఫ్ టెక్నాలజి, మద్రాసు వారిచే జారీ చేయబడిన మెకానికల్ ఇంజనీరింగ్‌లో డిప్లమో లేక 1939కి పూర్వము వెంగ్లరాయ నాయకర్సు టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్సు, మద్రాసు నందు మెకానికల్ కోర్సును మూడు సంవత్సరములకు తక్కువ లేకుండా చదివి, సంతృప్తికరంగా పూర్తి చేసినట్లు 1939 కి పూర్వము టెక్నాలజికల్ డిప్లమో ఎగ్జామినేషన్స్ బోర్డు మద్రాసువారు జారీచేసి, జాయింటు డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్సు, మద్రాసు, వారిచే కాంటరు సిగ్నేచరు చేయబడిన ఒక సర్టిఫికేటు లేదా ఒక ప్రభుత్వం లేక ఎయిడెడ్ ఇండస్ట్రియల్ స్కూలులో 3 సంవత్సరములు పూర్తి కోర్సు.

(2) పీటరు రిపేరు చేయుటలో ఒక సంవత్సరం అనుభవము.

(సం) ఎం ఎస్ వరప్రసాదరావు
కమిషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరు.

ప్రతిపక్షాల వినతి పత్రానికి సమాధానం: ప్రధానికి బాసు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 2: దిగుమతి రైసెన్సుల కుంభకోణం పై ప్రతిపక్షాలు సమర్పించిన వినతిపత్రం పై ప్రభుత్వ వైఖరిని తెలుపవలసిందని సి. పి. ఐ. (ఎం) నాయకుడు శ్రీ జ్యోతిర్మయి బాసు ప్రధానమంత్రిని కోరారు.

ఆ వినతి పత్రాన్ని డిసెంబరు 19 వ తేదీన సమర్పించినప్పటికీ ప్రభుత్వం ఇంత వరకు సమాధానం ఇవ్వక పోవడం ఆశ్చర్యకరమని శ్రీ బాసు రెండు రోజుల క్రితం శ్రీమతి గాంధికి వ్రాసిన ఒక లేఖలో పేర్కొన్నారు.

—o:o—

ఫిజీలో ద్వితీయ ప్రపంచ హిందీ సభ

నాగపూర్, జనవరి 2: ద్వితీయ ప్రపంచ హిందీ మహాసభను తమ దేశంలో జరపాలని ఫిజీ ఆహ్వానించింది. ఈ నెల 10 నుంచి ఇక్కడ జరిగే తొలి ప్రపంచ హిందీ మహాసభ సందర్భంలో ఈ ఆహ్వానం వచ్చింది. ఫిజీ నుంచి 14 మంది సభ్యులతో ప్రతినిధి వర్గం కూడా వచ్చింది.

—o:o—

దక్షిణాది సివిల్ సప్లయిల మంత్రుల సమావేశం

కొచ్చిన్, జనవరి 2: దక్షిణాది సివిల్ సప్లయిలు ఆహార శాఖల మంత్రులు శనివారం ఇక్కడ సమావేశమై ప్రభుత్వం ద్వారా ఆహార ధాన్యాలు, చక్కెర, స్టాండర్డ్ ఎస్సెన్షియల్ వస్త్రాలు, వనస్పతి శాక కైలాలు, కిరోసిన్, బొగ్గు, సిమెంటు, పేపరు ఉప్పు, నూలు, ఫీడ్ నూనె మందులు, సబ్బులు, అగ్గిపెట్టెలు, కొర్లు, ట్యూబులు, పిల్లల ఆహారాలు, పాదరక్షల పంపిణీ పద్ధతులు, వీని అధికోత్పత్తి మార్గాలను పరిశీలిస్తారు.

పాకిస్తాన్‌లో భూకంపం వల్ల కారకోరం రహదారి విచ్ఛిన్నం

పన్నా (పాకిస్తాన్), జనవరి 2: కారకోరం రహదారి, పాక్—చైనా స్నేహానికి చిహ్నం గతవారం సంభవించిన భూకంపంలో బాగా దెబ్బతినిపోయింది. చైనా సహాయంతో నిర్మించిన ఈ రోడ్డు కారకోరం పర్వతశ్రేణుల మధ్య ఉన్నది. 250 చదరపు మీటర్ల సానువులు గుండా వెళ్లింది. భూకంపంవల్ల దీనికి పడిన గండ్లు పూడ్చడానికి కొన్ని నెలలు పట్టవచ్చునని భావిస్తున్నారు.

భూకంపం సంభవించినప్పుడు కొన్ని వందల మంది దీనిమీదుగా వెడుతున్నారట. వీరిలో కొందరు మరణించారని, కొందరు అక్కడే చిక్కుకు పోయారని తెలుస్తున్నది. రోడ్లు వేయడానికి ఉపయోగించే పెక్కు వాహనాలు, పరికరాలు కూడా ధ్వంసమైనాయి.

650 కిలోమీటర్ల పొడవు గల ఈ కారకోరం రహదారి కీలకమైనది. పాకిస్తాన్ ఉత్తర అర్ధభాగాన్ని చైనా సరిహద్దు రాష్ట్రమైన సింకియాంగ్‌తో కుంజర్బా కనుమద్వారా (పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని హుంజాలోనిది) కలుపుతున్నది దీనివల్ల భారత్ ఉపఖండంలో ప్రవేశించడానికి చైనీయులకు "దొడ్డిత్రోవ" ఏర్పడింది.

బొంబాయి శివారు రైళ్ళపై ప్రదర్శకుల రాళ్ళు: బాష్పవాయువు ప్రయోగం

బొంబాయి, జనవరి 2: నేటి ఉదయం బొంబాయి శివార్ల స్టేషన్లయిన ఘట్‌కోపూరు, కుర్లా స్టేషన్‌లపైనుగా, శివారు రైళ్లపైనుగా రాళ్లు రువ్విన ప్రదర్శకులను చెదరగొట్టటానికి పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు.

శివారు రైలుమార్గంలో ఒక రైలుకు ప్రమాదం సంభవించిన కారణంగా శివారు రైళ్లను ప్రధాన రైలుమార్గంగుండా నడిపిన కారణంగా ప్రయాణికులు కోపంతో ప్రదర్శనలు జరుపుతూ అల్లర్లకు దిగినట్లు తెలుస్తున్నది. ప్రదర్శకులు రువ్విన రాళ్లవలన ఒక మోటార్‌మన్‌కు దెబ్బలు తగిలాయని, రైలు అద్దాలు పగిలాయని తెలుస్తున్నది.

దక్షిణ, ఆగ్నేయ ఆసియా దేశాల మధ్య వివిధ రంగాలలో ఇతోధిక సహకారం

రాష్ట్ర కాంగ్రెసు వాదుల శిక్షణ శిబిరం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 2: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు వాదుల శిక్షణ శిబిరం జనవరి 9వ, 10వ తేదీలలో నాగార్జునసాగర్ వద్ద అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దేవ్‌కాంత్‌బారువా సమక్షంలో జరుగుతుందని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ నెడు గాంధి భవన్‌లో పత్రికా ప్రతినిధులకు చెప్పారు.

శ్రీ వెంకటనారాయణ ఇలా అన్నారు:

ఈ శిబిరంలో కాంగ్రెసు చరిత్ర సామ్యవాద సాంప్రదాయాల రాజకీయ పరిస్థితి, కాంగ్రెసువారి కర్తవ్యం, అర్థికస్థితి ప్రణాళికాభ్యుదయం, విదేశాంగ విధానం కాంగ్రెసు కార్యక్రమం రాష్ట్ర సమస్యల గూర్చి రోజుకు రెండుఅంశాల పై గోష్ఠి అరమరలు లేకుండా జరుగుతుంది. కేంద్ర మంత్రులు శ్రీ కొత్త రఘురామయ్య, శ్రీ రామబ్రహ్మం వందరెడ్డి, శ్రీ బి.పి. మౌర్య, శ్రీ టికిస్‌పాండన్, కాంగ్రెసు కార్యదర్శి శ్రీ అజీజుజమాన్, శ్రీ జగదీశ్‌బోసు ఎం. పి., శ్రీ శంకర్ దయాల్‌శర్మ ఎం. పి., శ్రీ శంకర్‌ఘోష్ ఎం. పి., ఆంధ్రప్రదేశ్ మంత్రులు, శాసన సభ కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు రాష్ట్రం నుంచి ఎన్నికయిన పార్లమెంటు సభ్యులు, అఖిలభారత కాంగ్రెసు సంఘసభ్యులు బిన్నా, కాంగ్రెసు సంఘాల నుండి ఒక్కొక్క కార్యదర్శి, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు, ప్రాంతీయ సంఘ అధ్యక్షులు, జిల్లాపరిషద్ అధ్యక్షులు, ఉపసభాపతి, శాసనమండలి అధ్యక్షుడు, విద్యాశాఖ అధ్యక్షులు, బారీయుగాత్మిక కాంగ్రెసు, యువజన కాంగ్రెసు, విద్యార్థి కాంగ్రెసు సంఘాల ప్రతినిధులు హాజరవుతారు.

స్వాతంత్ర్య పోరాటం విభాగ కన్వీనర్ డా. డి. శ్రీరామచారి, వెనుకబడిన జాతుల విభాగం కన్వీనర్ శ్రీ తులాబందులనాగేశ్వరరావు హాజరవుతారు. కాంగ్రెసు సంస్థను పటిష్టం చేసి కాంగ్రెసు వాదుల కర్తవ్యం నిర్ణయించబడుతుంది.

అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దేవ్‌కాంత్‌బారువా సమక్షంలో జరుగుతుంది. ఆయన ఆదివారం ఉదయం 10 గంటలకు ఇక్కడ విలేకరులతో మాట్లాడుతారు. మధ్యాహ్నం 3 గంటలకు ఆయన ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం జరుగుతుంది. సాయంత్రం 4 గంటలకు ఆయన ఆధ్వర్యంలో పత్రికా సమావేశం జరుగుతుంది. సాయంత్రం 6 గంటలకు ఆయన ఆధ్వర్యంలో బహిరంగ సభ జరుగుతుంది. రాత్రి 8 గంటలకు ఆయన ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమం జరుగుతుంది. రాత్రి 9 గంటలకు ఆయన ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం జరుగుతుంది. రాత్రి 10 గంటలకు ఆయన ఆధ్వర్యంలో విందు జరుగుతుంది.

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 2: దక్షిణ, ఆగ్నేయ ఆసియా దేశాల మధ్య వివిధరంగాలలో ఇతోధిక సమన్వయ సహకారాలు గురించి యిక్కడ నిత్య విద్యాలయం ఆవరణలో ఏర్పాటయిన ఆ దేశాల సాంఘిక శాస్త్రవేత్తల సదస్సుకు శ్రీ సరోత్తమరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. సాంఘిక శాస్త్ర పరిశోధన, ఈ దేశాల జాతీయాభివృద్ధిలో ఎదుర్కొంటున్న సమస్యలగురించి చర్చలు జరుగగలవని, ఆయన అన్నారు. సదస్సుకు భారత సాంఘిక శాస్త్ర పరిశోధనా మండలి అధ్యక్షులు డా. ఎం. ఎస్. గోరే అధ్యక్షత వహించారు. డా. మాలికొలమ్ ఎస్. ఆదిశేషయ్య ప్రధాన ప్రసంగం చేశారు.

శ్రీ సరోత్తమ రెడ్డి తమ ప్రసంగం కొనసాగిస్తూ దక్షిణ ఆగ్నేయ ఆసియా దేశాల స్వాతంత్ర్యం సమర్పించిన పిదప ఇరువురు ఆ దేశాలకు మధ్య సన్నిహిత రాజకీయ సంబంధం ప్రాముఖ్యం గుర్తించ వలసిన అన్నారు.

ఆ దేశాల మధ్య విస్తృత సంబంధాలు అంటర్జాతీయ వ్యవహారాలలో సాన్నిహిత్యం అని విశ్వాసం పొందు. అంతరాయ పెద్ది అవుతుందని శ్రీ రెడ్డి చెప్పారు. ఆ దేశాల మధ్య అనేక విషయాలలో సారూప్యత ఉందని ఆయన అన్నారు. భవిష్యత్తులో ఆ దేశాల మధ్య వివిధ రంగాలలో పరిశోధన సాన్నిహిత్యం అవసరమని ఆయన వివరించారు. వివిధ రంగాలలో పరిశోధన సహకారం పెంపొందడానికి ఈ సదస్సు దోహదం చేయగలదని ఆయన ఆశాభావం వ్యక్తపరచారు.

గోనెచుట్టలో స్త్రీ శవం

భీమవరం, జనవరి 2: భీమవరం బస్సు స్టాండు సమీపంలో ఒక అరుగుపై గోనె చుట్టను ఉంచుతున్న మేకా రామకృష్ణారావు, నాగళ్ల గోపాలరావులను పోలీసుకానిస్టేబుళ్లు అరెస్టుచేశారు. యనమదుర్రు మురుగుకాలువలోకి పడవేసే ఉద్దేశ్యంతోవారు ఆ చుట్టను అక్కడ ఉంచారంటున్నారు. ఇది తెల్లవారు జామున మూడుగంటలకు జరిగింది. తరువాత ఆ గోనెచుట్టను పూడదీసి చూచారు. అందులో 19 సంవత్సరాల వయస్సుగల స్త్రీ శవముంది. ఆమెపేరు సీత అని తెలిసింది. సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ మాణిక్యాలరావు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. (స్వ.వి.)

—o:o—

ముఖ్యమంత్రి సతీమణికి స్వస్థత

హైదరాబాద్, జనవరి 2: ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు సతీమణి శ్రీమతి వెంగాయమ్మకు స్వస్థత చేకూరింది. అందువల్ల ఉస్మానియా ఆసుపత్రి నుంచి నిన్న రాత్రి బేగంపేటలోని తమ బసకు వచ్చేశారు.

కరుణానిధి బొమ్మ దగ్ధం

జబల్‌పూర్, జనవరి 2: తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి, ద్రవిడకజగం అధ్యక్షురాలు శ్రీమతి మణి అమ్మాయి రామస్వామిగౌడ్ బొమ్మలను, మద్రాసులో రావణలీల ఉత్సవాలకు నిరసనగా ఇక్కడ దగ్ధం చేశారు. తమిళనాడు ప్రభుత్వ విధానాలను విమర్శిస్తూ సభలో ఉపన్యాసాలు జరిగాయి.

శ్రీ శివ షణ్ముగంపిళ్లై మృతి

మద్రాసు, జనవరి 2: ఉమ్మడి మద్రాసు రాష్ట్రశాసన సభ మాజీ సభాపతి శ్రీ జె. శివ షణ్ముగంపిళ్లై నిన్న ఇక్కడ ఆయన నివాస గృహంలో మరణించారు. ఆయన వయస్సు 74 సంవత్సరాలు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

ఒకే గుర్తుపై ఎన్నికల్లో పోటీ ప్రతిపక్షాలకు వాజ్‌పేయి విజ్ఞప్తి

భోపాల్, జనవరి 2: ప్రతిపక్షాలన్నీ ఒకే ఎన్నికల గుర్తులో, కనీస సామాన్య కార్యక్రమం ఆధారంగా ఎన్నికలలో పోటీ చేయాలని జనసంఘం నాయకుడు శ్రీ అటల్ బిహారీ వాజిపేయీ యిచ్చట విజ్ఞప్తి చేశారు.

ఎన్నికల సర్దుబాట్లు విషయంలో అభిప్రాయ భేదాలున్నా జనసంఘ్, భారతీయలోక్‌దళ్‌లు ఎన్నికలలో ఒకే అభ్యర్థిని బలపర్చగలవా అని ఒక విలేకరి అడుగగా, అభ్యర్థి విషయంలో తలయెత్తే వివాదాలను శ్రీ జయప్రకాశ్ తీర్పునకు వదలి చేయవచ్చునని ఆయన తీర్పును తమపార్టీ అంగీకరిస్తుందని శ్రీ వాజిపాయ్ స్పష్టం చేశారు.

ప్రస్తుతం జరుగుతున్న కొన్ని ఎన్నికలలో జాతీయలోకదళ్ అభ్యర్థులు నిలబెట్టిన కాంగ్రెసు సహాయం చేస్తున్నదని ఆయన వివరం వెలువరించారు.

"ఎన్నికల్లో పోటీచేయను"

వచ్చేవారి ఎన్నికలలో పోటీచేయబోనంటూ లేఖని శ్రీ వాజిపాయ్ విలేకరుల సమావేశంలో స్పష్టం చేశారు.

"ఈ దేశంలో పార్లమెంటరీ రాజకీయాలు వక్రతలుగానూ సిసుగెత్తిపోయాయి. పార్లమెంటు సాలుగు గోడల నుండి పనిచేయవలసి వస్తోంది. ఈ పరిస్థితిలో పనిచేయాలని నిర్ణయించాను" అని శ్రీ వాజిపాయ్ అన్నారు "రాజకీయాలు తనకవసరంలేదు. పరిమితమైనంతవరకు ప్రజా స్వామ్యంలో నిస్వార్థత్మకమైన సూత్రులరాసు" అని కూడా ఆయన పేర్కొన్నారు.

చైనాలో శిక్షణకై అజ్ఞాత నాగాల మకాం ప్రయాణం

షిల్లాంగ్, జనవరి 2: అజ్ఞాత నాగాల కొత్తముఠా ఒకటి చైనా వెళ్లేందుకు నాగాలాండ్ తూర్పు కొనమంచి బర్మాలో ప్రవేశిస్తున్నట్లు వార్తలు అందాయి.

ఆయుధప్రయోగంలోనూ, రహస్యంగా వైర్‌లెస్, రేడియో పరికరాలను నిర్వహించడంలోనూ సమగ్రమైన శిక్షణ లభించే వస్తుందని ఈ ముఠాను వాగ్దానం చేయబడినట్లు ఆ వర్గాలవారు తెల్పారు.

ఈ సందర్భంలో అప్రమత్తులుగా ఉండవలసిందని భద్రతా దళాలవారు హెచ్చరిస్తున్నారు. అయితే ఇంతవరకు వారికి ఈ ముఠాలోని వారెవరూ తారసిల్లలేదు.

రెండు మాసాల క్రితం భద్రతా దళాలవారు చైనావెడుతున్న మరొక ముఠా అజ్ఞాత నాగాలను అడ్డగించగలిగారు. ఆ ముఠాలోని 133 మందిలో 29 మందిని కైదీలుగా పట్టుకున్నారు. ముఠాలోని మిగతా వారు భారత్—బర్మా సరిహద్దును దాటిపోగలిగారని ఆ తరువాత వార్తలు అందాయిగాని, అది ధ్రువపడలేదు.

కల్తీ మందుల విక్రేతలకు కఠినశిక్ష: ఐ.ఎం.ఎ. విజ్ఞప్తి

కలకత్తా, జనవరి 2: కల్తీమందులు, నాసిరకం మందులు విక్రయించేవారిని కఠినంగా విక్షించడంద్వారా మందుల చట్టాన్ని కట్టుదిట్టంగా అమలుజరపాలని ప్రభుత్వాన్ని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ 50వ మహాసభ కోరింది.

అర్హతలు గల రిజిస్టర్డు మెడికల్ ప్రాక్టీషనర్లద్వారా మందుల విక్రయం జరిగేట్టు చూడాలని ఈ సభ తీర్మానించింది.

మందులు, ఆహారపదార్థాల కల్తీ నిరోధానికి సంబంధించిన చట్టాలు కట్టుదిట్టంగా అమలు జరపవందుకు ఈ మహాసభ మరొక తీర్మానంలో వివరాలు వ్యక్తం చేసింది.

ఆరోగ్యం, కుటుంబ నియంత్రణ, పోషకాహార కార్యక్రమాలకు ఆర్థిక కేటాయింపులు పెంచాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వాటి ఉప కేంద్రాలకు అవసరమైన వసతులు సమకూర్చాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఈ సంఘం కోరింది.

అధిక సంఖ్యాక ప్రజలు, ముఖ్యంగా గ్రామీణ రంగంలోనివారు పంక్షేమ, వైద్య, ఆరోగ్య పథకాల వల్ల ప్రయోజనం పొందనందున దేశవ్యాపితంగా జాతీయ ఆరోగ్య విధానాన్ని రూపొందించాలని ఈ సభ కోరింది.

ప్రభుత్వ సర్వీసులలోని వైద్యుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పట్టువిడుపులులేని వైఖరి అవలంబించి, తద్వారా ఈ వృత్తికి ఇష్టపడిన ప్రతిపత్తి ఇవ్వడం లేదని ఈ సభ నిరసన తెలిపింది.

ప్రజా ఉద్యమాల ద్వారా తమ న్యాయమైన హక్కుల సాధనకు వైద్య వృత్తిలోని వారికిగల ప్రాథమిక హక్కులను తగ్గించడానికి వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రయత్నాల పట్ల ఈ సంఘం ఆందోళన వ్యక్తం చేసింది ఈ సందర్భంగా మహారాష్ట్ర, ఢిల్లీ తదితర ప్రాంతాలలో వైద్యులు జరిపిన సమ్మె సందర్భంలో కలిగిన అనుభవాలను ప్రస్తావించింది.

వైద్య వృత్తిలోనివారికి రాజ్యసభలో తగు ప్రాతినిధ్యం కల్పించాలనికూడా ఈ సభ కోరింది. ఈ ప్రాతినిధ్యంవల్ల జాతీయఆరోగ్య విధానాలు, ఇందుకు సంబంధించిన శాసనాలు రూపొందించడంలో దోహదం అభిలషగలదని వైద్య వృత్తి శ్రేయస్సును పరిరక్షించడానికి నీలుపడగలదని అభిప్రాయపడింది.

రాజ్యసభలోను, వివిధ రాష్ట్రాలలోని ఎగువ సభలలోను వైద్య ప్రతినిధులు నామినేషన్‌కు పేర్లను సూచించే హక్కు ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌కు వుండాలని ఈ సభ ఒక తీర్మానంలో కోరింది.

"సిగరెట్ పొగ త్రాగడం ఆరోగ్యానికి హానికరం కావున్న" అన్న వాక్యాన్ని ప్రతి సిగరెట్ ప్యాకెట్ మీద ఉత్పత్తిదారులు విధిగా ముద్రించేట్టు చేయడానికి కేంద్రం ఒక శాసనం రూపొందించాలని మరొక తీర్మానంలో ఈ సభ విజ్ఞప్తి చేసింది.

—o:o—

నికరాగువే గెరిల్లాలు క్యూబా పయనం

మనాగువా, జనవరి 2: నికరాగువే రాజధాని మనాగువాలోని గెరిల్లాలు తమ నిర్బంధంలో పెట్టుకున్న ఇద్దరు మంత్రులను, మరి పదకొండుమంది ఇతరులను విడుదల చేసి, ప్రభుత్వం నుంచి పదిలక్షల డాలర్ల పరిహారం తీసుకుని, ప్రభుత్వం జైలు నుంచి విడుదల చేసిన 14 మంది రాజకీయ కైదీలను వెంట పెట్టుకుని విమానంలో క్యూబాకు వెళ్లిపోయారు.

వీరు గత మూడురోజులలోను తమనిర్బంధంలో ఉన్న వారిలో ముగ్గురిని కాల్చివేశారు.

గెరిల్లాలు మనాగువా విమానాశ్రయానికి వెళ్లి, విమానంలో ఎక్కిన తర్వాతగాని తమ నిర్బంధంలో ఉన్నవారిని విడిచిపెట్టలేదు.

విజయవాడ వార్తలు

విజయవాడ సోషల్ క్లబ్ లండ్ లిటరరీ సొసైటీ ఆవరణలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సభ జరిగింది. సభకు సొసైటీ అధ్యక్షులు శ్రీ మానేపల్లి వెంకటరాధాకృష్ణమూర్తి అధ్యక్షతవహించారు. ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కోసం ఆత్మ బలిదానం చేసిన శ్రీరాములు స్మృతికి జోహార్లర్పిస్తూ సొసైటీ ప్రధాన కార్యదర్శి శ్రీ కాకరపర్తి వెంకటరత్నం, మరి పలువురు సభ్యులు ప్రసంగించారు. కార్యదర్శి శ్రీ అప్పనపల్లి కామేశ్వరరావు వందనసమర్పణ చేశారు.

* * *

డా. అంబేద్కర్ 18వ వర్ధంతి సభ ఇటీవల వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో శ్రీ ఎస్. లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగింది. శ్రీ జె. సత్యనారాయణ స్వాగతం పలికారు. శ్రీమతి పి. శాంతావెంకయ్య అంబేద్కర్ చిత్రపటాన్ని పూలమాలలతో అలంకరించారు. శ్రీ డి. సత్యనారాయణశర్మ, పి పీర్బ్రహ్మం, ఆర్. ఏకాంబరం, అంబేద్కర్ దేశసేవను కొనియాడుతూ ప్రసంగించారు అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14వ నెలవు దినంగా ప్రకటించాలని కోరుతూ తీర్మానించారు.

*

16వ వార్డు జనసంఘ్ కార్యనిర్వాహక వర్గానికి అధ్యక్షులుగా శ్రీ అంబాలాల్‌పటేల్, కార్యదర్శిగా శ్రీ షాజేటి నూకరాజు, కోశాధికారి శ్రీ అడ్డేపల్లి సత్యనారాయణరాజు ఎన్నికైనారు. పట్టణ జనసంఘం అధ్యక్షులు శ్రీ గుండారాధాకృష్ణమూర్తి పర్యవేక్షణలో ఈ ఎన్నికలు జరిగాయి.

* *

కాళేశ్వరరావు రోడ్డులో ఆంధ్రబ్యాంకు ఎదుట మేడపై భారతీయ లోక్‌దళ్ ఆంధ్ర శాఖ కార్యాలయానికి డా. ఎస్. చంద్రమవులి ప్రారంభోత్సవం చేశారు. శ్రీ యలమంచిలి శివాజి బి. ఎల్. డి. పతాకం ఆవిష్కరించారు. శ్రీ ఇరుగులపాటి గోవిందరావు అధ్యక్షతన జరిగిన సభలో శివాజి, ఎస్. చంద్రమవులి, జి. విశ్వనాథం, ప్రజాస్వామ్య ప్రతిపక్షం అవశ్యకతను వివరించారు రాష్ట్ర బి. ఎల్. డి. సహాయ కార్యదర్శి శ్రీ బి. వెంకటేశ్వరరెడ్డి స్వాగతం చెప్పారు.

*

పశుగణాభివృద్ధిశాఖామాత్యులు శ్రీ ఎస్ వెంకటరామిరెడ్డి ఇటీవల ముత్యాలంపాడు కోళ్ళపిల్లకు కేంద్రాన్ని సందర్శించి అక్కడ జరిగే వివిధ కార్యక్రమాలను పరిశీలించారు ఆ తరువాత లబ్బీపేటలోని పశువుల ఆస్పత్రిని, పశువుల ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు.

* * *

ఫైర్‌ఉడ్, ఛార్‌కోల్‌మిల్లు వర్కర్ల సంఘం వారు కొత్తపేట శ్రీ మల్లంపాటి చినసుబ్బయ్యగారి మేడపై శ్రీ వాండ్రాసిపోతన్న అధ్యక్షతన సమావేశమై కార్యనిర్వాహకవర్గానికి ఈ దిగువ వారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు: శ్రీ వాండ్రాసి పోతన్న, ఉపాధ్యక్షులు శ్రీ పులవర్తి వెంకయ్య, ప్రధానకార్యదర్శి శ్రీ చంకా వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి శ్రీ తెంటు కృష్ణమూర్తి, కోశాధికారి: శ్రీమల్లంపాటి చిన సుబ్బయ్య మరి 11 మంది సభ్యులు.

* * *

దేశీయ వైద్యసంఘం ఆధ్వర్యాన ధన్వంతరి జయంతి ఉత్సవం జరిగింది. శ్రీయుతులు దాన్యం వెంకటరామానుజమూర్తి, శ్రీ పిల్లాఅప్పల నరసయ్యపాత్రుడు, శ్రీ నరసింహం, అవనిగడ్డ గోవిందరాజులు ఆయుర్వేద విశిష్టతను, ఆయుధ నిర్మాణం గురించి ప్రసంగించారు. అవనిగడ్డ నాగభూషణం వందన సమర్పణ చేశారు.

* *

రాష్ట్రప్రభుత్వం శ్రీ ఎం. సుబ్బారావును వెయిట్‌లిఫ్టింగ్‌కోచ్‌గా తూర్పు గోదావరి జిల్లాలో నియమించిన సందర్భముగా ఆయన అభిమానులు, సహచరులు నేషనల్ యూనియన్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ కె. రాఘవరావు అధ్యక్షతన సమావేశమై ఘనంగా సన్మానించారు. అందు కృష్ణాజిల్లా బాడీబిల్డింగ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ఎం. పిచ్చయ్యు విజయవాడ వెయిట్‌లిఫ్టింగ్ అసోసియేషన్, కార్యదర్శి శ్రీ ఎం. కోటయ్య, నేషనల్ యూనియన్స్ అసోసియేషను ప్రధాన కార్యదర్శి శ్రీ ఏల్పా వెంకటేశ్వరరావు, నెహ్రూ యువకమండలి రామవరప్పాడు అధ్యక్షులు శ్రీ డి. కోటేశ్వరరావు, శ్రీ కోడిబోయిన పిచ్చయ్య, శ్రీ జక్కా వెంకటస్వామి తదితర పెద్దలు ప్రసంగిస్తూ గత రెండు సంవత్సరాలుగా శ్రీ సుబ్బారావు విజయవాడ, పరిసర ప్రాంతాలలో ఉచితంగా వెయిట్‌లిఫ్టింగ్‌లో శిక్షణ యిచ్చినందుకు ఆయనను కొనియాడుతూ, అటువంటి వ్యక్తిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఈ స్థానం చేపట్టడం, ప్రభుత్వ సహకార వెయిట్‌లిఫ్టింగ్, బాడీబిల్డింగ్ ఉద్యమాన్ని మిన్నగా దేయడం కృషిచేయవలసిన, రాష్ట్రప్రభుత్వాధినేతలు శ్రీ దేవానందరాజును కూడా అభినందించారు.

ఆమరజీవి పొట్టి శ్రీరాములు సంస్మరణార్థం ఇక్కడి క్వార్టర్‌మాస్టర్ సెంటర్‌లో రెండు నిముషాలు మౌనం పాటించారు.

*

పోర్చుగల్ విదేశాంగ మంత్రి డా. మారియోసోరెస్ ఆయన సతీమణి డిసెంబర్ 27న న్యూఢిల్లీలో రాష్ట్రపతి భవనంలో రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్‌ను సందర్శించినప్పటి చిత్రం.

రాష్ట్రంలో మూడురోజులు జయప్రకాశ్ పర్యటన

హైదరాబాదు' జనవరి 2 : సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్‌నారాయణ ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక, కేరళరాష్ట్రాలలో ఫిబ్రవరి రెండవ వారం నుంచి రెండు వారాలు పర్యటించగలరని శ్రీ ధాకూర్‌దాస్ భంగ్, అఖిలభారత సర్వసేవా సంఘం కార్యదర్శి నేడిచ్చట ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్‌లోని 14 జిల్లాలలో పర్యటించివచ్చిన తర్వాత శ్రీ భంగ్ నేడిచ్చట విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ బీహారు ఉద్యమాన్ని గురించి ప్రజలకు వివరించడానికి ఇక్కడ పరిస్థితులను పరిశీలించడానికి, బీహార ఉద్యమానికి నిధుల సేకరణకు శ్రీ జయప్రకాశ్ దక్షిణాది పర్యటన ఉద్దేశించబడిందని చెప్పారు.

శ్రీ సురభిశర్మ, ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండలి కార్యదర్శి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు వచ్చినప్పుడు జె. పి. కి. రెండులక్షల నిధి సమర్పణ సంకల్పం కలదన్నారు.

దక్షిణాదిని ఒక్కొక్క రాష్ట్రంలో మూడు రోజులు చొప్పున జె. పి. పర్యటించగలరని శ్రీ భంగ్ సూచించారు.

రాష్ట్రంలో శ్రీ భంగ్ పర్యటించినప్పుడు శ్రీ సురభిశర్మ, మాజీమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి కూడా ఆయన వెంట ఉన్నారు. బీహారు ఉద్యమాన్ని గురించి తెలుసుకోవాలనే కుతూహలం ప్రజలకు ఉన్నట్టు ఈ పర్యటనలో తాను కనుగొన్నానని, బీహారు ఉద్యమంపై జరిగిన ఆరోపణలు నిరాధారాలని ప్రజలునమ్ముతున్నట్టు తెలుసుకున్నామని, సభలలో తాను చేసిన విజ్ఞప్తి ఫలితంగా ఆ నిముషాన అక్కడ వసూలు అయిన సొమ్ము రు 2500 అని కూడా శ్రీ భంగ్ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని జిల్లాలలో ప్రజలు తమ కష్టాల నివారణకు అనుకున్న దానికంటె ముందుగానే ఉద్యమాన్ని ప్రారంభించవచ్చని తాను అనుకుంటున్నట్టు కూడా వివరించారు. అయితే అది బీహారు ఉద్యమాన్నిపోలిన దిగా ఉండక పోవచ్చునన్నారు. ఇలాంటి ఉద్యమం ప్రారంభమయితే ఆణచివేయ గలదని ముఖ్యమంత్రి చేసిన ప్రకటన ప్రజలకు కోపకారణమైనదన్నారు. ప్రజాస్వామ్యంలో తమ సమస్యల పరిష్కారానికి శాంతియుతంగా ఆందోళనను కొనసాగించే హక్కు ప్రజలకు కలదని కూడా ఆయన వివరించారు.

పేపరు మిల్లుల దిగుమతికి కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 2 : దేశంలో పేపరుకొరత తీవ్రంగా వున్నందున, రోజుకు 30 టన్నుల ఉత్పాదకశక్తి కలిగిన పేపరు మిల్లులు, పరికరాలు (సెకండ్‌హాండ్‌వి) ఒక ఏడాదిపాటు దిగుమతికి అనుమతించాలని పారిశ్రామికశాఖ చేసిన ప్రతిపాదనను కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది.

పెద్ద ఫ్యాక్టరీలు, కోటిరూపాయలకు మించనివానితో సంబంధంలేని చిన్న పారిశ్రామికులు కొన్ని షరతులకు లోబడి 1975 చివరవరకు ఈ పేపరు మిల్లులను దిగుమతి చేసుకోవచ్చు. ఈ మిల్లులు పదేళ్ళ పనితీయగల స్థితిలో వుండాలని, ముడిపదార్థాలు లభ్యమయ్యే ప్రాంతాలకు 40 కిలో మీటర్ల దూరంలో వీనిని నెలకొల్పాలన్నవే ఈ షరతులు.

బొంబాయిలో మరో దొంగ రవాణా దారుని అరెస్టు

బొంబాయి, జనవరి 2: దోలాకియా సోదరులలో ఒకరయిన మహేష్‌లీలాధర్ దోలాకియాను బొంబాయిపోలీసులు నిన్నటిరోజు విదేశీమారక ద్రవ్యం సాదుపు, దొంగరవాణా నిరోధం చట్టం క్రింద అరెస్టు చేశారు.

గత మార్చి నెలలో దొంగ సరుకు వున్నదని కాబోలు అత్యాధునికమయిన ఎలక్ట్రానిక్ పరికరాలు వున్న కారులో మహేష్ ప్రయాణం చేస్తున్నప్పుడు పోలీసులు అతడిని అటకాయించారు. అయితే అప్పుడు అతడు తప్పించుకుని పోయాడు. 26 సంవత్సరాల వయస్సు గల మహేష్‌ను తప్పించుకుని తిరుగుతున్న వ్యక్తిగా ప్రకటించి అతడి ఆస్తులను ప్రభుత్వం జప్తు చేసింది. మహేష్ సోదరులు అరవింద దోలాకియా, లలిత్‌దోలాకియా ఇదివరకే నిర్బంధించబడినారు.

1966, 67 లో 17 లక్షల రూపాయల విలువయిన పత్రాలను దేశంలోనికి దొంగతనంగా తీసుకుని వచ్చిన సంఘటనలతో మహేష్‌కు సంబంధం వున్నట్లు చెప్పబడుతోంది.

రెండు ఆరబ్ నావలనుంచి రు.22 లక్షలసరుకు పట్టివేత

నౌకాదళ సిబ్బంది మొన్న ఆదివారం నాడు, తిరిగి నిన్న అరేబియా సముద్రంలో రెండు ఆరబ్ నావలను ఆటకాయించి రు. 22.5 లక్షల విలువయిన దొంగ వస్తువులను, అయిదు లక్షల రూపాయల విలువయిన నావలను స్వాధీనపరచుకొని 16 మంది నావికులను అరెస్టు చేశారు. వారిని యిక్కడకు తీసుకుని వచ్చి కస్టమ్స్ అధికారులకు అప్పగించారు.

కోయంబత్తూరులో

కేరళకు బియ్యాన్ని దొంగరవాణాచేస్తున్న ఇద్దరిని బియ్యం, ధాన్యం ఆక్రమ నిల్వ చేసిన ఒకరిని కోయంబత్తూరులో నిన్న పోలీసులు అరెస్టు చేసి సంకెళ్లు వేసి పురవీధులలో నడిపించుకుంటూ సెంట్రల్ జైలుకు తీసుకుని వెళ్లారు.

——o:o——

కేరళలో 2 డి. ఎ. లు చెల్లింపు

తిరువేంద్రం, జనవరి 2: కేరళ ప్రభుత్వం తన సిబ్బందికి వున్న నుంచి కేంద్ర సిబ్బందికి ఇచ్చే రేట్లలో రెండు నాయిదాల అదనపు కరువుబత్తెం చెల్లించడానికి నిర్ణయించినట్లు ప్రకటించింది. దీనివల్ల సాలుకు రు. 12 కోట్లు ఖర్చు గలదని ఆర్థిక మంత్రి శ్రీ కె. జి. అడియోడి విలేకరులకు చెప్పారు. దీనివల్ల ఒక్కొక్క ఉద్యోగికి నెలకు అదనంగా రు. 18 నుంచి 81 రూ. ల వరకు వస్తుంది. విధిగా డిటిటిట్ల పథకం కింద ఇందులో సగం మాత్రమే నగదుగా రు. 300 ల లోపు నెలసరి జీతం వారి చేతికి వస్తుంది.

——o:o——

వోటర్ల జాబితాల సవరణ: బారువా వ్యాఖ్య

మద్రాసు, జనవరి 2: వోటర్ల జాబితాల సవరణకు ఎన్నికల సంఘం ప్రకటించిన అత్యవసర కార్యక్రమానికి మితిమించిన ప్రాముఖ్యం ఇవ్వరాదని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. కె. బారువా మొన్న ఇక్కడ అన్నారు.

ఆకస్మికంగా ఎన్నికలు జరుగనున్నవన దానికి దానిని ఒక సూచనగా పరిగణించరాదని కూడా ఆయన పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

అయితే ప్రజాస్వామ్యంలో ఎన్నికల యంత్రాంగం ఎలాంటి అనాంతర పరిస్థితిని ఎదుర్కొనడానికైనా సిద్ధంగా ఉండాలని కూడా కాంగ్రెసు అధ్యక్షుడు అన్నారు.

శ్రీ బారువా పత్రికా విలేఖరులు అడిగిన కొన్ని ప్రశ్నలకు సమాధానం చెబుతూ ప్రజల ఆదేశం పొందాలని ప్రధానమంత్రి కోరే పక్షాన, వోటర్ల జాబితాల సవరణ పూర్తి కాకపోవడం వల్ల అవరోధం ఏర్పడరాదని అన్నారు.

తమిళనాడులో సంస్థా కాంగ్రెసుతో తమ పార్టీ సంబంధాల విషయంలో కొత్తగా కలిగిన పరిణామమేమీ లేదని ఆయన చెప్పారు.

ఇది చాలా సున్నితమైన విషయమనీ, దీనిని గూర్చి హడావిడిగా చర్చించే వీలు లేదని శ్రీ బారువా అన్నారు.

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి సంస్థా కాంగ్రెసు నాయకుడు శ్రీ కె. కామరాజు ఇటీవల జరిపిన చర్చలను, వారి సమాలోచనలను వెల్లడించే వీలు లేదని శ్రీ బారువా అన్నారు.

——o:o——

అమృతసర్‌లో అంతర్రాష్ట్ర మోసగాని అరెస్టు

బులంద్‌షార్, జనవరి 2 : పేరుమోసిన ఒక అంతర్రాష్ట్ర మోసగాణ్ణి రాష్ట్ర నేర పరిశోధకశాఖవారు ఇటీవల అమృతసర్‌లో అరెస్టు చేసినట్లు పోలీసులు తెల్పారు.

ఈ వ్యక్తి ఒక డజనుకు పైగా పేర్లతో వ్యవహరిస్తూ ఇరవై సంవత్సరాలుగా బొంబాయి కలకత్తా, మద్రాసు, తదితర నగరాలలోని పెద్ద వ్యాపార సంస్థలను మోసగిస్తున్నట్లు ఆరోపించడం జరిగింది.

ఇతడు బూటకపు కంపెనీలను పెట్టి, వివిధరకాల వస్తువుల సరఫరాకు టెండర్లు కోరాడని, ఒక్కొక్క టెండరుకు రు.3300లు నుంచి రు. 1500 వరకు డిమాండ్ డ్రాఫ్టులు అడిగాడని, ఆ విధంగా వసూలు అయిన డబ్బును తన సొంతఆకౌంటుకు జమచేసుకునేవాడని కూడా ఆరోపించబడింది.

ఈ మోసకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి గత సంవత్సరం ఒక ఫిర్యాదు చేయడం జరిగిందని, ఈ మోసగాడు ఈ విధంగా కొన్ని లక్షలు చేజిక్కించుకున్నాడని పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ విజయసింగ్ ఆరోపించారు.

——o:o——

నటరాజ విగ్రహం : లండన్ కోర్టులో భారత్ దావా

లండన్, జనవరి 2: ప్రస్తుతం లండన్‌లో వున్న నటరాజ విగ్రహం గురించి భారత ప్రభుత్వం ఇక్కడి కోర్టులో దావా వేసింది.

తమిళనాడులోని శివపురం దేవాలయం నుంచి ఈ విగ్రహం అపహరించబడింది. అమెరికాకు పంపబడిన ఈ విగ్రహాన్ని 1973 లో స్మెల్సన్ అనే వ్యక్తి పదిలక్షల డాలర్లు ఇచ్చి కొన్నారు.

స్మెల్సన్ పై భారతహైకమిషన్ కార్యాలయం వారు కోర్టులో రిట్ దాఖలు చేశారు, ఫిబ్రవరిలో ఇది విచారణకు రాగలదని తెలుస్తున్నది.

చీరల, ధోవతుల ఉత్పత్తి చేనేత రంగానికే కేటాయింపు : ఆంధ్రప్రాంతం మహాసభ విజ్ఞప్తి

విజయవాడ, జనవరి 2 : మిల్లులలో చీరలు, ధోవతుల ఉత్పత్తులను పెంచాలని ప్రభుత్వం సూచించడం సముచితం కాదని, వీటి ఉత్పత్తి ప్రధానంగా చేనేత రంగానికి కేటాయించబడి ఉన్నందున, చేనేత పనివారికి న్యాయమైన వేతనాన్ని నిర్ణయించి, ఈ రంగాన్నే ప్రోత్సహించాలని నిన్నటిరోజు జరిగిన ఆంధ్ర చేనేత సహకార సంఘాల మహాసభ ఒక తీర్మానంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ఈ మహాసభకు 12 జిల్లాలకు చెందిన 350 మంది ప్రతినిధులు హాజరైనారు. ఈ మహాసభకు ఆంధ్ర చేనేత సహకార సంఘం అధ్యక్షుడు శ్రీ టి. రామకృష్ణయ్య అధ్యక్షతవహించారు.

పట్టం మిల్లులలోను, వీటికి వెలువల మరమగ్గాలపై పనిచేస్తున్న కార్మికులతో పాటు, చేనేత మగ్గంపై ఆధారపడినవారికి న్యాయమైన వేతనాలతో ఏడాది పొడవునా ఉపాధి కలిగించే విధంగా వస్త్ర పరిశ్రమ విధానాన్ని సవరించాలని ఈ మహాసభ మరొక తీర్మానంలో విజ్ఞప్తి చేసింది.

మిల్లు వస్త్రాలపై విధించే లన్ను రేటు సుంకాలను మరమగ్గాలపై తయారయ్యే వస్త్రాలకుకూడా వర్తింపచేయాలని కోరారు.

చేనేత మగ్గాలకు ప్రత్యేకంగా కమిషనర్‌ను నియమించాలని కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

చట్టసమ్మతమయిన అఖిలభారత చేనేత బోర్డును పునర్నిర్మించి చేనేత పరిశ్రమాభివృద్ధి పథకాలను అమలుపరచుటకు అవసరమైన నిధులను కూడా ఆ బోర్డు స్వాధీనంలో వుంచాలని కేంద్రప్రభుత్వాన్ని ఈ మహాసభ ఆర్థిస్తుంది.

విదేశాలకు ఎగుమతి అవుతున్న చేనేత వస్త్రాలలో మూడవ వంతు సరుకు ఆంధ్రప్రదేశ్‌లో ఉత్పత్తి అవుతున్నదని, అందుచేత హాండ్‌లూమ్, హాండిక్రాఫ్ట్స్ ఎగుమతి సంస్థ ప్రాంతీయ కార్యాలయాన్ని విజయవాడలో నెలకొల్పాలని ఈ మహాసభ కోరింది.

ఈ మహాసభలో శ్రీయుతులు ప్రగడ కోటయ్య, పి. సత్యనారాయణ, ఎ. పానకాలు వి. ఎ. ఎస్. మూర్తి, బి. పున్నయ్య, చల్లా గణపతి, ఎ. తాతాచార్యులు ప్రసంగించారు.

శ్రీశైలం ప్రాజెక్టు నీరు వ్యవసాయానికి వినియోగంపై పరిశీలన : ముఖ్యమంత్రి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 2: శ్రీశైలం ప్రాజెక్టు వల్ల ఏర్పడే సాగరం నుంచి మిగులు జలాలను వ్యవసాయానికి కూడా వినియోగించే అవకాశం ఎంతవరకు వుందో పరిశీలించి నివేదికను సమర్పించవలసిందిగా తాను చీఫ్ ఇంజినీర్‌ను కోరామని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఆంధ్ర పత్రిక ప్రతినిధికి చెప్పారు.

నాగార్జునసాగర్, రాయలసీమ ప్రాంతాల పర్యటనానంతరం ముఖ్యమంత్రి రాయలసీమలో తాము పర్యటన చేసిన చోటల్లా ప్రజలు కృష్ణా జలాల సద్వినియోగాన్ని గూర్చి వెల్లడించిన ఆందోళనకు ఫలితంగా తాము ఈ హామీని వారికి ఇచ్చామని అన్నారు.

బచవత్ సంఘం కృష్ణాజలాల తీర్పు వివరాలివ్వకుండా జాప్యం చేస్తున్నందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

కర్నాటక ప్రభుత్వం ఈ తగాదాలో మొదట నుంచి హంగామాచేస్తూ తీరు ఖరారుకాకుండా జాప్యం చెయ్యడానికి అవసరమైన వివరణలు రాకుండా అడ్డుతున్నందుకు కేంద్రప్రభుత్వానికి రాష్ట్రప్రభుత్వం అనేక సార్లు హెచ్చరిక చేసింది. కృష్ణా తగాదా తేలకుండా గోదావరి తగాదా కోసం బచవత్ సంఘం విచారణకు పూనుకోవడం, పర్యటనకు తయారు కావడంకాని ఎంతమాత్రం సబబు కాదని, సంఘానికి, కేంద్రానికి కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చెప్పింది. శాసన సభ్యులు కూడా ఇది ఆలస్యం అవుతున్నందుకు ఆలజడి చెందివున్నారు.

బచవత్ సంఘం కృష్ణా తగాదాను, గోదావరి తగాదాను కూడా జనవరి 20వ తేదీకి వాయిదా వేశారు.

కృష్ణా వ్యవహారం తేలనిదే బచవత్ సంఘం గోదావరి వ్యవహారం నివారణకు పూనుకోవడం అనేక అపోహలకు దారి తీయడమే ప్రజలలో ఆందోళనోద్యమానికి దారి తీస్తుందని న్యాయమూర్తి సంఘాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధులు హెచ్చరించినట్లు తెలుస్తోంది.

నీటిపై పడక

కరైకాల్, జనవరి 2 : స్థానిక ప్రభుత్వోద్యోగి ఒకరు ఇక్కడ ఉన్న చెరువులో నీటిమీద నేరు వాలుగు గంటలసేపు నిశ్చలంగా పడుకుని ఉండి, తన సంకల్పశక్తిని ప్రదర్శించినతర్వాత, అతి త్వరలోనే తాను నీటిమీద నడవగలనని ప్రకటించారు. ఆయనపేరు శ్రీ సుబ్రమణ్యసుందరం. నీటిమీదనడుచుండి వార్తాపత్రిక చదువుకుంటూ అలసిన తన దైర్యాన్ని ప్రదర్శించడం అక్కడ చేరిన వెయ్యిమంది చూశారు.

అకస్మాత్ ఎన్నికలకు సంస్థా కాంగ్రెస్ సంసిద్ధత

చారిస్‌గఢ్, జనవరి 2 : అకస్మాత్ ఎన్నికలు తథ్యమేనన్న నమ్మకంతో సంస్థాకాంగ్రెస్ నాయకత్వం నేడు ఎన్నికలలో తమ పార్టీ అనుసరించేవ్యూహాన్ని స్థూలంగా రూపొందించింది. ప్రతిపక్షాల దాడుల్ని తిప్పికొట్టడం నివారించడం ఈ వ్యూహం ప్రధాన లక్ష్యం.

మితవాద కమ్యూనిస్టు పార్టీ మినహా మిగిలిన ప్రతిపక్షాలతో ఎన్నికల అవగాహన రేపటి సర్దుబాట్లు కుదుర్చుకోవాలని, రాజకీయ పరిస్థితిపై పార్టీ కార్యవర్గం ఆమోదించిన మిసాయిదా తీర్మానం స్పష్టంగా తెలిపింది.

అయితే ఏ పార్టీతోను సర్దుబాట్లు కుదుర్చుకోవడం జరగదు. ఎన్నికల సర్దుబాట్లుకుదుర్చుకునేటప్పుడు "మౌలిక ఆదర్శాలు, ప్రజాస్వామ్యం, సమతాత్మక దృక్పథం, సామ్యవాదం లను బలిపెట్టరాదు" స్పష్టంగా పేర్కొంటే పరిస్థితి.

అకస్మాత్ ఎన్నికలకు సిద్ధం కావలసిందని సంస్థాకాంగ్రెస్ నాయకత్వం పార్టీ రాష్ట్రశాఖలకు ఆదేశించింది.

పార్టీ నిధుల పరిధి లోబడి ఇతర ప్రతిపక్షాలతో ఎన్నికల సర్దుబాట్లు కుదుర్చుకోవడానికి పి. సి. సి.ఐ చొరవ తీసుకోవాలని కార్యవర్గం నిర్ణయించింది.

పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ మనూభాయ్ పటేల్ కార్యవర్గం చేసిన తీర్మానాన్ని వివరిస్తూ, పాలకపక్షాన్ని వ్యతిరేకించే అన్ని పార్టీలతోను ఎన్నికల సర్దుబాటు కుదుర్చుకోవడం జరుగుతుందని తెలిపారు.

శనివారంనాడు యిక్కడ ప్రారంభమవుతున్న ఎ. ఐ. సి. సి. సమావేశంలోఈ తీర్మానం ఆమోదించబడుతుంది.

మితవాద కమ్యూనిస్టు పార్టీతో ఎన్నికల సర్దుబాట్లు కుదుర్చుకోవడం అనేది అధికారం పూర్తిగా రాష్ట్రశాఖలకు అప్పగించబడింది. అవసరమయినప్పుడు అఖిల భారతవర్గం తన తీర్పు ఇస్తుందని ఆయన చెప్పడించారు.

మితవాదకమ్యూనిస్టు పార్టీతో సర్దుబాట్లు కుదుర్చుకోవడం అన్నదానిపై ఆయన తెలిపారు.

——o:o——

ప్రణాళికా సంఘం సభ్యుడు ఎం.ఎస్.పాతక్ రాజీనామా

న్యూఢిల్లీ, జనవరి 2 : శ్రీ ఎం. ఎస్. పాతక్ ప్రణాళిక సంఘం సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆయన రాజీనామాను ప్రధాన మంత్రి ఆమోదించారు.

శ్రీ పాతక్ ప్రభుత్వ రంగంలోని "ఇండియన్ ఇండియా" సంస్థ అధ్యక్షుడు, మేనేజింగ్ డైరెక్టర్‌గా కొనసాగుతారు.

చైనాతో సత్సంబంధాలకు భారత్ ఆకాంక్ష : స్వరణ్‌సింగ్ వివరణ

జమ్ము, జనవరి 2 : చైనాతో సుహృద్భావ సంబంధాలు నెలకొల్పుకోవాలన్నదే భారత్ ఆకాంక్షను రక్షణ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ పునరుద్ఘాటించారు.

"చైనాతో సామరస్య సంబంధాలు నెలకొల్పుకోవాలని మేము సదా అభిలషిస్తూనే వుంటాం. అయినా ఈ సంబంధాలు ఏదంగా వుల్లాయంటే దానికి మనల్ని నిందించ వలసిన పనిలేదు" అని శ్రీ స్వరణ్‌సింగ్ సర్కిట్ హౌస్ వద్ద నోరో పద్దతి కాంగ్రెస్ రక్షణ శిబిరంలో మాట్లాడుతూ అన్నారు.

గతంలో చైనాను భారత్ సర్వత్రాదంగా బలపరచిన అంశాలను గురించి రక్షణ మంత్రి ప్రస్తావిస్తూ, 1949 తొలి పీపుల్స్ రిపబ్లిక్‌గా అవతరించిన తర్వాత చైనాను వెంటనే గుర్తించిన భారతదేశమని అన్నారు. 1962 లో చైనా దురాక్రమణ జరిపాక, ఆ దేశంతో భారత్ సంబంధాలు జరపినా, ఐక్యరాజ్య సమితిలో చైనాకు సభ్యత్వాన్ని భారత్ సమర్థిస్తూ వచ్చిందని ఆయన అన్నారు.

పాకిస్తాన్‌తో భారత్ సంబంధాలను గురించి, సిమ్లా ఒప్పందం తర్వాత తీసుకున్న చర్యలను గురించి శ్రీ స్వరణ్‌సింగ్ వివరించారు.

ఉతికిన ప్రతిసారి...
ప్రకాశవంతంగా, పరిశుభ్రంగా వుండేవి



యూనియన్ హోమ్ ప్రొడక్ట్స్
మెంగుళూరు-?

వ్యాపార వివరములకు వ్రాయగోరడమైనది.

ఇప్పుడు ప్రఖ్యాతగన్న
ఫార్మయికా లామినేట్స్*
ఆంధ్రప్రదేశ్‌లో
విక్రయానికి ప్రత్యేకమైనపెరు
శ్రీపాద నరసింహం బ్రదర్స్ లిమిటెడ్

ఆంధ్రప్రదేశ్‌లో ఫార్మయికా డెకొరేటివ్ మరియు ఇండస్ట్రియల్ లామినేట్‌లకు అధీకృత విక్రయదార్లుగా నియమింపబడ్డారు.
వారి ఆఫీసులు :
కందులవారి స్ట్రీట్, విజయవాడ-1.
టౌన్‌హాలు రోడ్, విశాఖపట్టణం-1.
30, పార్క్ లేన్, సికంద్రాబాదు-500 003

FORMICA REGD.

* ఫార్మయికా—ఫార్మయికా ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారి రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్క్సు
ఫార్మయికా ఇండియా లిమిటెడ్ భారతదేశంలో వారికి నెస్సు పొందిన వినియోగదారు.
ఎల్లప్పుడూ లాగే, ఫార్మయికా ఇండియాదే నాయకత్వం

OBM/4016

కేవలం రు. 13,700 మాత్రం
ఒకేఒకసారి డిపాజిట్
చేస్తే మీ కుమారుని మేము
లక్షాధికారిని చేయగలము



మీ పిల్లల చదువుసంధ్యలు లేదా మీ కుమార్తె వివాహంవంటి ప్రత్యేకమైన కార్యాల కొరకు మీరు ఆదా చేయదలచుకున్నారా? అయితే మైనర్లు అయిన మీపిల్లల పేర్లతో కార్పొరేషన్ బ్యాంక్‌వారి బాలనిధి కేష్ సర్టిఫికెట్లలో ఇప్పుడే మీరు పెట్టుబడి పెట్టడం మంచిది.

ఈ సర్టిఫికేట్లు విభిన్న గణాంకాలలో లభ్యంకాగలవు వీటికి గణనీయమైన వడ్డీకూడా లభిస్తుంది

పన్నుల మదింపునుంచికూడా మీరు ఆదా చేసుకోవచ్చు. ఈ స్కీములో విశిష్టమైనదేమంటె చెల్లింపులను వాయిదాలవారీగాకూడా ఏర్పాటు చేసుకోవచ్చు.

ఇప్పుడు మీరు రు. 1,000 లు పెట్టుబడి పెట్టితే అది 10 సంవత్సరాలలో రు. 2707 లకు 20 సంవత్సరాలలో రు. 7328 లకు పెరుగుతుంది.

దయచేయండి, పచ్చి మాతో ముచ్చటించండి. మేము మీకెంత సహాయంచేయగలమో మీకు తెలుస్తుంది.

బాలనిధి
కేష్ సర్టిఫికేట్లు

— సేవ జేయడమే జీవితాదర్శంగా భావిస్తుంది.

తెరళ, కర్నాటక, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, తమిళనాడ్, మహారాష్ట్ర, బెంగాల్, ఢిల్లీ, గోవాలలో 150 పైగా బ్రాంచీలు కలవు.

కార్పొరేషన్ బ్యాంక్ లిమిటెడ్
రిజిస్టర్డు ఆఫీసు: ఉడిపి
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: మెంగుళూరు.
ESTD. 1906

గంటల పంచాంగం

శ్రీ ఆనందనామ సం. మార్గశిర బ. షష్ఠి: 1975 వ సం. జనవరి 3 శుక్రవారం శుక్ర: బ. షష్ఠి: వ. 3.23 తెల్ల: ఉ. 8.19, వర్జ్యం: వ. 3.04 మొదల 4.34 వరకు.

1975 వ సం. జనవరి 4 శనివారం శని: బ. సప్తమి: వ. 1.22 ఉత్తర: ఉ. 6.50, హస్త: తె. 5.52 వర్జ్యం: వ. 2.54 మొదలు 4.26 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 — 1972)

ఆంధ్రపత్రిక

ఒరుకేయవి యొనరించిన
వరవర యుపకారము తన మనంబునకెగు దా
నొరుంకు వని పేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ ఆనందనామ సం. మార్గశిర బ. షష్ఠి: శుక్రవారం

పాకిస్తాన్ భూకంపం

—:o:—

ఉత్తర పాకిస్తాన్‌లో క్రితం శనివారంనాడు సంభవించిన భూకంపం ఘోరమైనదిగానే కన్పిస్తున్నది. ఇప్పటికి అందిన వార్తలను బట్టి 5 వేలకు పైగా మరణించారని 15, 20 వేల మంది గాయపడ్డారని తెలిసింది. మృతుల సంఖ్య ఇంకా ఎక్కువే ఉండవచ్చునని భయపడుతున్నారు. భూకంపానికి గురియైన ప్రాంతాలకు వెళ్ళి వచ్చిన పాక్ ప్రధానమంత్రి శ్రీ భుట్టో, కొన్ని ప్రాంతాలు మంచుతో కప్పబడి ఉన్నందున ప్రాణ నష్టం గురించి ఖచ్చితంగా తెలియడానికి ఇంకా కొంత కాలం పట్టవచ్చునన్నారు. కారకోరం పర్వతశ్రేణికి దిగువన సింధు నది లోయ వెంబడి విశాల ప్రాంతంలో సంభవించిన ఈ భూకంపం వల్ల, డజన్ల కొలదీ గ్రామాలు నేలమట్టమైనట్లు, అస్తి నష్టం కూడా విపరీతంగా ఉన్నట్లు తెలుస్తున్నది. భూ పగుళ్ళు నాలతో పాటు శిథిలాలు కూడా ఈ నష్టాన్ని ఇనుమడింప చేశాయి.

సకంపనం రేపటను బట్టి గత 45 ఏళ్లలో ఇంతటిది సంభవించలేదనిపిస్తున్నారు. అటే, జనసమర్దం లేని పర్వత ప్రాంతాలలో గాక, మరో ప్రాంతంలో ఇది సంభవించి ఉంటే, ప్రాణనష్టం, ఆస్తినష్టం ఎంత విపరీతంగా ఉండి ఉండేదో ఊహించవచ్చు.

భూకంపానికి గురియైన ప్రాంతాలలో బాధిత ప్రజలకు తాత్కాలిక ఉపశమనం కలిగించడంతో పాటు, పూర్తిగా నేలమట్టమైన గ్రామాలను పునర్నిర్మించి పునరావాసం కల్పించడం జరగవలసి ఉంటుంది. ఇది బృహత్తరమైన పని. ఈ విపత్సమయంలో పాకిస్తాన్‌కు ప్రపంచ దేశాలు పెద్ద ఎత్తున సహాయ పడతవనడంలో సందేహం లేదు. అప్పుడే అమెరికా, కెనడా, సౌదీ అరేబియావంటి కొన్ని దేశాలు విరాళాలు ప్రకటించాయి; భారతదేశం కూడా యథాశక్తి సహాయపడితీరుతుంది. సమితి ఆధ్వర్యాన కూడా సహాయ కార్యక్రమాలు త్వరలో ప్రారంభం కావచ్చు.

భూకంపాలన్నవి ప్రకృతి వైపరీత్యాలే గనుక వాటివల్ల కలిగే కష్టాలను, నష్టాలను అనుభవించడం తప్ప మానవుడు చేయగలిగిందేమీ కనిపించడం లేదు. ఇటీవల కాలంలో వీటి సంఖ్య తీవ్రత కూడా ఎక్కువవుతున్నందున నష్టం కూడా విశేషంగా ఉంటోంది. గత ఐదారు సంవత్సరాలలో చైనా, టర్కీ, పెరూ, ఇరాన్, నికరగువా, మెక్సికోలలో భూకంపాల మూలంగా లక్షకు పైగా మరణించినట్లు అంచనా. భారత్ ఉపఖండంలో కూడా, క్వెట్టా, బీహార్, అస్సాం భూకంపాల తర్వాత కూడా భూకంపాలు కొన్ని సంభవించాయి కాని అదృష్టవశాత్తు జన నష్టం అట్టే లేదు. మానవ విజ్ఞానం ఇంతగాపురోగమించి మానవుడు చంద్రలోకానికి సైతం వెళ్ళి రాగలిగిన స్థితిలో, భూకంపాలను నివారించడం సంగతి ఏమైనా కనీసం వాటిని గురించి ముందుగా తెలుసుకోగల అవకాశం కూడా లేదంటే ఆశ్చర్యంగా ఉంటుంది.

మిచ్చల్. హాల్డేమన్ ఎర్లిక్‌మన్ నేరాలు

—ఋజువైనట్లు ఫెడరల్ కోర్టు జ్యూరీ నిర్ణయం

వాషింగ్టన్, జనవరి 2 అమెరికాను మాజీ చేసిన రాజకీయఅపవాదుకు పతాక సన్నివేశంగా మాజీ అధ్యక్షుడు శ్రీ నిక్సన్‌కు అతిసమీపమైన ముగ్గురు సలహాదారులు—జాన్ ఎన్. మిచ్చల్, హెచ్ ఆర్ హాల్డేమన్, జాన్‌డి. ఎర్లిక్‌మన్— వాటర్‌గేట్ వ్యవహారాన్ని కప్పిపుచ్చడానికిజరిగినకుట్రలో అబద్ధాలుఆడారనీ,న్యాయ నిర్వహణకు ఆటంకాలు కల్పించారనీ చేయబడిన ఆరోపణలు ఋజువయ్యాయని ఫెడరల్‌కోర్టు జ్యూరీ నిన్న నిర్ణయించింది.

వాటర్‌గేట్‌లో చోరీ చేసిన వారికి వీరు సుమారు ఐదు లక్షల డాలర్ల లంచం ఇచ్చారనీ, గ్రాండ్‌జ్యూరీకి, దర్యాప్తు జరిపిన అధికారులకు అబద్ధాలు చెప్పారనీ కూడా తొమ్మిది మంది మహిళలు, ముగ్గురు స్త్రీలతో కూడిన ఫెడరల్‌కోర్టు జ్యూరీ అభిప్రాయపడింది.

ఫెడరల్‌కోర్టుజడ్జి శ్రీ జాన్ జె. సిరికా ఎదుట హాజరు పరచబడిన వారిలో ఒకరైన న్యాయవాది రాబర్ట్ సి.మారిడియన్ కుట్రలో పాల్గొన్నారన్న నేరం ఋజువైనట్లు జ్యూరీ నిర్ణయించింది. శ్రీ నిక్సన్ తిరిగి ఎన్నిక కావడానికి కృషి చేసిన సంఘంలో ఈయన ఉన్నారు. ఈ సంఘానికి న్యాయవాదిగా పనిచేసిన శ్రీ కెన్నెత్ డబ్ల్యు. పార్కిన్‌సన్‌పై చేయబడిన ఆరోపణలేవీ ఋజువు కాలేదని అభిప్రాయపడి, జ్యూరీ ఆయనను విడుదలచేసింది.

వాటర్‌గేట్ వ్యవహారాన్ని కప్పిపుచ్చడంలో శ్రీ నిక్సన్ ప్రధానపాత్ర వహించారని ఫెడరల్ కోర్టుజడ్జి ఎదుట ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. గాని, కోర్టు జ్యూరీలో అయనకుసరిగ్గా కుండా కొత్త అధ్యక్షుడు శ్రీ జెరాల్డ్ ఫోర్డ్ ఇదివరకే శ్రీ నిక్సన్‌కు క్షమాభిక్ష పెట్టారు. ఈ తీర్పులపై వైట్‌హౌస్ ఎలాంటి వ్యాఖ్య చేయలేదు. అయితే గ్రాండ్ జ్యూరీ చేత నేరస్తులుగా నిర్ణయించబడిన నలుగురు వ్యక్తులకు అధ్యక్షుడు క్షమాభిక్ష పెట్టేఆస్కారంలేదని మాత్రం స్పష్టమైంది. వారు ఈ తీర్పులపై అప్పీల్ చేసుకోవాలనే యోచన ఉన్నట్లు తెలుస్తున్నది.

జాన్‌మిచ్చల్ శ్రీ నిక్సన్ హయాంలో మూడేళ్లకుపైగా అటార్నీ జనరల్‌గా పనిచేశారు. హాల్డేమన్ వైట్ హౌస్ సిబ్బంది ప్రధానాధికారిగా పనిచేశారు. అప్పట్లో శ్రీ నిక్సన్ తరువాత చెప్పుకోదగిన ఉన్నతాధికారిగా పరిగణించబడేవారు, మిచ్చల్‌కు, హాల్డేమన్‌కు ఇప్పుడు 25 సంవత్సరాల జైలు శిక్ష, 35 వేల డాలర్ల చొప్పున జరిమానా విధించబడే అవకాశం ఉంది.

శ్రీ నిక్సన్‌కు ప్రధాన ఆంతరంగిక సలహాదారుగా పనిచేసిన శ్రీ ఎర్లిక్‌మన్‌కు 20 సంవత్సరాల జైలుశిక్ష పడవచ్చు. జడ్జి జాన్ సిరికా ఈ వారాంతంలోగా వీరికి శిక్షలు విధించవచ్చు.

వాటర్‌గేట్ వ్యవహారాన్ని కప్పిపుచ్చడానికి జరిగిన కుట్రపై విచారణ పూర్తి అయినందుకు ప్రత్యేక ప్రాసిక్యూటర్ కార్యాలయంలో విజయోత్సాహం వ్యక్తమైంది. అయితే ప్రాసిక్యూటర్, ఆయన సిబ్బంది చేయవలసిన పని ఇంకా చాలా ఉన్నది.

మాజీ అధ్యక్షుడు శ్రీ నిక్సన్ సలహాదారులు నలుగురిపై విచారణ పూర్తి అయి, వారి నేరాలు ఋజువు అయినప్పటికీ ఇంకా చాలా కేసులు ఉన్నాయి. అంతేకాక ప్రతివాదులు అప్పీలు చేసుకునే అవకాశం కూడా లేకపోలేదు.

మున్ముందు విచారణకు రాబోయే కేసులలో మాజీ ఆర్థిక మంత్రి జాన్‌కాన్‌లీపై మార్చినెలలో జరుగనున్న విచారణ ముఖ్యమైనది. శ్రీ నిక్సన్ ఎన్నికకోసం నిధి సమకూర్చే సందర్భంగా లంచం పుచ్చుకున్నట్లు, తప్పుడు సాక్ష్యం చెప్పినట్లు ఆయనపై ఆరోపణలు నెరుపబడ్డాయి.

వెండి, బంగారం ధరలు

జనవరి 2:

బొంబాయి మార్కెట్		
వెండి రెడీ	రు.	1100—00
బంగారం	రు.	520—00
కలకత్తా మార్కెట్		
వెండి రెడీ	రు.	1065—00
హైదరాబాదు మార్కెట్		
వెండి 1 కిలో	రు.	1070—00
„ 10 గ్రా.	రు.	11—90

పంచమ స్కంధము 120



అపూర్వ సౌందర్యశాలిని! ఎవ్వతెవు నీవు!

ఇప్పటికిసచ్చినహేతువేమి? నీ అందచందాల వైభవం విని దానవేశ్వరుడు మా మహిషాసురుడు ఎంతయినా మిరులు కొన్నాడు! ఆ పైన దుర్భర విరహ వేదన కోర్వలేక నిన్ను తోడి తెమ్మని వాకాదేశించాడు. అయితే నీవొకింత అనుమతి వ్యక్తీకరించినంతటనే తానే స్వయంగా ఇచ్చటికి విజయం చేసి నిన్ను వెంటబెట్టుకుని పోగలడు! లేక ఆనవసరంగా కాలయాపనం కాగలదనుకున్న ఎడల నీవే అచ్చటికి విచ్చేసినా సరే!

మా ఏలిక ఎంతటి మహనీయుడో నీకెరుక పడలేదేమో! ఆ బ్రహ్మ అనుగ్రహించిన వరంతో దేవదానవ మానవులకవధ్యుడయిన మా ప్రభువు ఆ స్వర్లోకమే స్వాధీనం చేసుకున్నాడు. అంతే కాదు! మహిషుడన్నది పేరే కాని ఆతడు సంకల్పించినంతలోనే ఆ నవమన్మథుని స్వరూపమే స్వీకరించగలడు! నిన్ను అనేక విధాల ఆనందాలు విధిలో వోలలాడించగలడు! ఆ అత్యద్భుత శృంగార సంపత్తిలో గాని అందచందాలలో గాని ఆతనితో సరిపోట్లగల వాడెవ్వడున్నాడు?

దేవీ మంత్రుల సంవాదం

ఆ విన్నపం విని ఆ జగన్మాత ఆహేళనతో కలకలనవ్వి గంభీరస్వరంతో హెచ్చరించినది!

హోయీ మహిషమాత్యా! నీవెంతో అడుకువతో ప్రసంగిస్తున్నందువల్లనే నీకు నా వృత్తాంతం రవంత వినిపిస్తున్నాను! నేనా అసురులంతే గాక లోకాలన్నింటికీ జనయిత్రిని సుమా! ఆ మహిషుని నిరంతర నీడ భరించలేక పలువురిందరు నన్ను వేడుకున్నారు! ఇందువల్లనే ఆతనిని చీల్చి చెండాడిఅసురులు నాదుకుని కాపాడవలెనని నిశ్చయించుకున్నాను. ఇచ్చటికి నా రాకకిదే హేతువుసుమా! నీవు ఒక వేళ పరుష సంభాషణ ప్రారంభించినఎడల మీరు నిముషంలోనే నిర్మూలించి వేయగలను సుమా! మరి నీవు ఒక త్రుటి కాలమయినా ఆలసించక నా ప్రతి సందేశం మీ ప్రభువర్యునికీ విధంగా వినిపింతువుగాక!

"హోయీ! మహిషా! బ్రతికి బట్ట కట్టి పది కాలాలపాటు జీవించదలచుకున్న ఎడల వెనువెంటనే స్వర్గం విడిచి పెట్టి వేరొక చోటికెచ్చటికయినా పోయి తల దాచుకో! నీవా పాతాళంలో దాగుకున్నప్పుడు తప్పక అనుగ్రహించి విడిచి పెట్టగలను! లేకపోయిన పక్షంలో యుద్ధ రంగంలో దారుణ బాణ పరంపరలతో అవశ్యం నిన్ను హతమార్చి వేయగలను సుమా! నా సమక్షంలో నీవు ఒక క్షణమయినా నిలబడలేవు సుమా!

ప్రతి యుగంలోను నీవంటి పాపాత్ములు పలువురు దేవతల ననేక విధాల హింసించారు! అయితే ఆ పైన నా బాణాగ్ని జ్వాలలో పడి భస్మీభూతులయినారు! ఇక నీకయినా అదే గతి పట్టబోతున్నది! కనక లేని పాపి ఈ దురహంకారం విడిచి పెట్టి నా మాట విని పాతాళానికి పారి పో! ఆ విరించి నీకిచ్చిన వరాలెంతటివయినా మదీయాయుధాల ముందవి ఎందుకు కొరగావు సుమా! కాదన్నావా! నీ శస్త్రాస్త్రాలతో యుద్ధ రంగంలో నిలిచి నాతో పోరాడు! నీ కండకావరం నిశ్శేషంగా నిర్మూలించి వేసి నేల పై కూల్చి వేయగలను! ఆ దివ్యలోకం తిరిగి దేవతల కప్పగించగలను! ఆ శితుల పరిపాలనమే నా నిత్య లీల సుమా!"

మహిషుని సచివుడు ఆ హెచ్చరిక ఆలకించి మరింత కటోర స్వరంతో హెచ్చరించాడు.

సుందరీ తిలకమా! ఇవి ఏటి మాటలు? యువ్వన గర్వంతో కన్ను మిన్ను కానలేక వదరుతున్నావే! అతిలోక పరాక్రమశాలి మా ప్రభు వెక్కడ? నీవెక్కడ? ఇంతటి చిన్నదానవు నీవు మా భూమిపతి నెదిరించి పోరాడగలవా? నీకంతటి బలిమి కలిమి ఎక్కడిది? నీ ప్రగల్భాలెవ్వరయినా విన్నఎడల విరగబడి నవ్వరా? మా మహిష మహీనాథుని అపార సైన్య సంపత్తి ఎంతటిదో నీకెరుక పడలేదు కాబోలును! ఇందువల్ల నీ ఇంతగా గర్వించి విర్రవీగుతున్నావు! ఆతని అసంఖ్యాక పతురంగ బలాల కదలికలతోనే భూతలి తిరగబడి పోతున్నది! తలుచుకున్నంతలోనే మా ప్రభువు ఎటువంటి భయంకర స్వరూపమయినా క్షణంలో స్వీకరించగలడు సుమా! ఆతనికి నీవంటిదాని గర్వ నిర్మూలన మొక లెక్కా! లలితాంగీ! పత్తేభం మూలతీ లత నొక్క చిటికలోనే రూపుమాపి వేయగలదు సుమా!

అయితే మా ధరపతి నీ పై మిక్కిలి ప్రేముడి పెంపొందించుకున్నాడు! ఇందువల్ల నిన్ను ఎంతో ఆప్యాయతతో కళ్ల కద్దుకోగలడు! పరుష ధోరణితో ప్రబోధించి రసభంగాని కొడిగట్టలేక నీతో మృదువుగా ప్రసంగిస్తున్నానంతే! రవంత లోతుగా ఆలోచించి కాదనక ఆతనిని వరించి నీ నవనవయువ్వనానికొక సంపూర్ణ సార్థకత సంపాదింపుకో! అందువల్ల ఆతని సామ్రాజ్యమే కాక, సమస్త సంపదలు నీ చరణాల మ్రోల కానుకలై తరలించగలవు! మా ప్రభువరేణ్యుడు సదా నీ పాదాల దాసుడయి మసులుకోగలడు! మేమందరము మహారాజ్ఞివయి వెలుగొందుతున్న నిన్నెల్లవేళల ప్రగాఢ భక్తి ప్రపత్తులతో కొలుచుకోగలము! ఇంతకన్న నీవు కోరుకోదగినదేమి ఉన్నది.

(సశేషం)

విశాఖలో జరిగిన భారతీయ ఆర్థిక శాస్త్రవేత్తల మహాసభలు —ఒక సమీక్ష

భారత ప్రజాస్వామ్యంలో రాజకీయ వేత్తలు, మేధావులు రెండు విభిన్న మార్గాలలో పయనిస్తున్నట్లు అనిపిస్తుంది. రాజకీయ వేత్తలు మేధావుల ప్రసక్తి లేకుండా ప్రజలను అంటిపెట్టుకొని వుంటూ ప్రజల భావాలకి, ప్రజల వత్తిడులకి అనుగుణంగా ముందుకి సాగుతున్నారు. మేధావులు జనసామాన్యంతో సంపర్కంలేకుండా సిద్ధాంతపరమయిన చర్చలు సాగిస్తూ వారి మార్గాన వారు సాగుతున్నారు. దీనికి ఒక సమన్వయం కుదరక పోవడం వలననే నేడు ఏ సమస్యకూ పరిష్కారం కుదరడం లేదని అనిపిస్తున్నది.

విశాఖపట్నంలో 74 డిశంబరు 27, 28, 29 తేదీలలో జరిగిన అఖిలభారత ఆర్థిక శాస్త్రవేత్తల మహాసభలలో జరిగిన ఉపన్యాసాలు, చర్చలూ, పత్రాల పఠనాలు వీన్నాక ఈ భావాలు కలిగాయి. ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రాంగణంలో జరిగిన ఈ సభలకి దేశం నలుమూలల నుంచీ అనేక మంది ఆర్థిక శాస్త్ర వేత్తలు హాజరయారు. భారతదేశానికి పట్టిన రుగ్మతకు కారణాలు ఏమిటో కావలసిన మందులు ఏమిటో ఇక్కడ కూలంకషంగా మూడు రోజులపాటు చర్చించారు.

ఈ మహాసభలను ప్రారంభిస్తూ, పార్లమెంటు సభ్యుడు, ఆంధ్రవిశ్వవిద్యాలయం ప్రో—ఛాన్సలర్ అయిన శ్రీ పి. వి. జి. రాజు తన ప్రసంగంలో, సాధారణ రాజకీయ నాయకులందరికీ ఆర్థిక శాస్త్ర పరమయిన విజ్ఞానం లేకపోవడంవలన ఆర్థిక పరమయిన సమస్యల అవగాహన చాలా తక్కువ అయిపోయిందని అన్నారు. రాజకీయ నాయకులకి కొంత మేధాసంపద కూడా వుండవలసిన అవసరం ఎంతయినా వుందని శ్రీ రాజు అభిప్రాయపడ్డారు. మన రాజకీయ నాయకులకి రాజకీయాలే ప్రధాన వృత్తి అవడంవలన విజ్ఞాన సముపార్జనకి వేళచిక్కడం లేదని కూడా శ్రీ రాజు అన్నారు. దీనికి తోడు నేటి విద్యావిధానం కూడా రోజు రోజుకి సంకుచితం అయిపోతున్నదని, విజ్ఞాన పరిధులకు విస్తరింప చేయడానికి బదులు నేటి విద్యావిధానం ఈ పరిధులను కుంచించుకుపోతున్నదని ఆయన అభిప్రాయపడ్డారు.

ఆంధ్ర విశ్వ విద్యాలయం కొత్త వైస్—ఛాన్సలర్ శ్రీ ఎమ్. ఆర్. అప్పారావు తన స్వాగతోపన్యాసంలో దేశానికి పట్టిన రుగ్మతలలో ప్రజలలో విపరీతమైన తారతమ్యాలు, దేశ సంపద పంచకంలో తారతమ్యాలు, ద్రవ్యోల్బణం, దానివలన ఆర్థిక, రాజకీయ, సామాజిక పరమైన అనర్థాలు, ధరలను ప్రభుత్వం అరికట్టలేక పోవడం, విద్యాధికులయిన నిరుద్యోగులు పెరుగుదల మొదలగు అనేక అనర్థాలని ప్రస్తావిస్తూ, నేటి ఆర్థిక శాస్త్రవేత్తలు ఈ సమస్యలన్నిటినీ అవగాహన చేసుకున్నామనీ ధైర్యంగా చెప్పగలరా అని ప్రశ్నించారు. ఆ విధంగా అవగాహన చేసుకున్నామని నమ్మిన నాడు వాటి పరిష్కారానికి మార్గాలను ఆర్థిక శాస్త్రవేత్తలు సూచించగలరని శ్రీ అప్పారావు అన్నారు. (శ్రీ అప్పారావు కారణాంతరాల వలన ఈ మహాసభలకి రాలేని కారణాన, వారి స్వాగతోపన్యాసాన్ని మహాసభల కార్యదర్శి ప్రొఫెసర్ బి. సర్వేశ్వరరావు చదివారు.)

ఈ మహాసభలలో ప్రారంభోపన్యాసం ఇస్తూ డా: మాల్కమ్ ఆదిశేషయ్య "నా అభిప్రాయంలో అనేక సమస్యల పరిష్కారానికి కావలసిన సాంకేతిక పరమయిన సూచనలు ప్రభుత్వానికి అందచేయడం జరిగింది. వాటిని అమలు పరచడానికి ప్రభుత్వానికి కావలసిన అంగబలం కూడా వుంది. ఎటొచ్చీ వాటిని ఆచరించడానికి రాజకీయ పరమైన నిర్ణయాలే లోపిస్తున్నాయి" అన్నారు.

మహాసభలకి వివిధ రాష్ట్రాలనుంచి సుమారు 300 మంది డెలిగేట్లు వచ్చారు. బ్రిటన్, బంగ్లాదేశ్ నుంచి కూడా సోదర ప్రతినిధులు వచ్చారు. చక్కగా అలంకరించిన వేదిక మీద సుమారు 15 మంది ప్రధాన వ్యక్తులు ఆశీనులయ్యారు. సభా ప్రారంభంలో 10, 15 మంది విద్యార్థినులు పూలమాలలుచేత ధరించి ఒక్కమారు వేదికపైకి రాగానే అమ్మాయి లంతాపూల మాలలు తమ మెడలో వేస్తారేమోనని వేదికపై ఆశీనులయినవారంతా భయపడ్డారు. కాని అమ్మాయిలంతా వేదికపై ఆశీనులయిన వారి చేతికి పూలహారాలు అందించి వెళ్ళగానే పెద్దలు కొంత స్తిమిత పడ్డారు. ఈ సందర్భంలో మహాసభల డెలిగేట్లు గౌరవార్థం చక్కటి విందులు, అల్పాహార విందులూ, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి.

ముఖ్యంగా సుప్రసిద్ధ నర్తకి శ్రీమతి సుమతీకౌశల్ (హైదరాబాద్) నృత్యం అందరినీ ఆకర్షించింది. మహాసభల ప్రారంభకులు శ్రీ మాల్కమ్ ఆదిశేషయ్య, శ్రీమతి సుమతీకౌశల్ కళా ప్రతిభను ప్రశంసిస్తూ "ఆర్థిక పరమైన చర్చలతో రోజుల్లా వేడెక్కిన శరీరంపై మీ నృత్యం వర్షపు జల్లులా వుంది" అన్నారు. శ్రీ ఆది శేషయ్య అనందంతో శ్రీమతి సుమతీకౌశల్ మెడలో ఒక పూలహారం వేశారు.

ఆంధ్రపత్రిక విలేఖరి

'ద్రావిడ'

ఆర్యా! ద్రావిడ బ్రాహ్మణులని గురించి లేఖలు పడుతున్నాయి. ఈ మాటకి 'నలుపు' అని అర్థం ఉందిట. శ్రీకృష్ణుడికి ఈ పేరు ఉన్న కొడుకు ఉండేవాడుట. చేర, చోళ, పాండ్యదేశాలలోబాటు 'ద్రావిడ' దేశం వేరే ఉంది. ఇది దక్షిణ నెల్లూరు, చెంగల్పట్టు జిల్లాల ప్రదేశమని అంటారు అసలయిన 'తమిళ' దేశం నైనులు, కొల్లడం నదుల మధ్య ప్రదేశంట. ద్రావిడ, తమిళ పర్యాయపదాలుకాదని కొందరివాదం. మహామహోపాధ్యాయ హరప్రసాద్‌శాస్త్రి గారు హుగ్లీ నది మీద 'తామ్లుక్' అనే చోటు మంచి సముద్రం మీదుగా తొండను మండలం చేరుకున్న కొందరు(తిరయార్లు) 'తమిళులు' అయ్యారని రాశారుట. 'నాగ'లే 'ద్రావిడు'లని కీ.శే. చిలుకూరి వీరభద్రరావుగారు అన్నారు. చోళులు, ఇతర దక్షిణ దేశం రాజులు యదువంశంతో సంబంధం కలవారికింద చెప్పుకున్నట్లు, పార్జిటర్ పండితుడు మాత్రమే కాక ఎందరో రాశారు. ఇప్పుడు ద్రావిడదేశం మదరాసు ప్రాంతంలో ఉందనుకున్నట్లు 'గౌడ' దేశం బెంగాలులోఉందని అనుకుంటున్నారు. ఇది సరికాదని కొందరి వాదం. ఢిల్లీ చుట్టు పక్కల చోటు గౌడ దేశం అని వీరు అంటారు. ఒకేపేరు ఉన్న నదులు దేశంలో ఎన్నో ఉంటాయి. దేశం బయట కూడా ఉంటాయి. మూషిక, కృష్ణ, పరమూ నదుల పేర్లవంటివి ఇరాన్, సోవియెట్ యూనియన్, పోలాండు భూగోళపటాలు వెతికితే కనిపిస్తాయి! తక్కినవారి మాట చెప్పలేనుకాని 'బ్రాహ్మణుల'మని చెప్పుకునేవారు సభలు జరుపుకుని, తమప్రయోజనాల కోసం కృషి చెయ్యాలని బహిరంగంగా చెప్పుకొనటం వారికే మంచిదికాదని నా నమ్మకం! ఇక లేని ప్రత్యేకతని సంతరించుకొనటానికి పూనుకొనటంనప్పుడు...

ఆర్. ఎ. కె. శాస్త్రి, 144 బి, లాయిడ్స్‌రోడ్, మద్రాసు.

కవరుల కొరత

ఆర్యా! గత నెలరోజులుగా మా తాలూకాలోని ఏ పోస్టాఫీసులో కూడా 25 పైసల కవరులు దొరకటంలేదు. బ్రాంచి పోస్టాఫీసు అయిన మా వూరు, హెడ్ పోస్టాఫీసు అయిన కోయిలకుంట్లలో కూడా కవరులు దొరకటంలేదు. కారణము పై నుంచి సన్నయిలేదట. కావున తపాలాధికారులు పరిస్థితిని గమనించ ప్రార్థన.

కె. ఎన్. ఎన్. ప్రసాదరెడ్డి, (2వ ఇంటర్) డాక్టర్ కె. అయ్యపురెడ్డి కనారుడు, గుళ్ల దూర్తి (గ్రామము) కోయిలకుంట్ల తాలూకా, కర్నూలు జిల్లా.

పరీక్షా పత్రాలు

ఆర్యా! విద్యాశాఖవారు కొత్తరకంపరీక్షా పత్రాలు పంపించారు. వీటిని చదివి పూహించి వ్రాయటమేకాని నిర్ధారులు పాఠ్యగ్రంథాలు చదువక్కర్లేదు. ఈ పద్ధతి ప్రకారం ఉపాధ్యాయులు తర్ఫీదు ఇస్తున్నారు. గుంటూరు జిల్లా కామన్ పరీక్షల బోర్డువారు ఈ అర్ధ సంవత్సరం పరీక్షలు అవిధంగానే జరుగుతాయని తాఖీదులు పంపారు. కాబట్టి మరల ఈ కొత్త మోడల్ (6) తరగతిలో ఉంటుందనీ, (7) తరగతికి పాత మోడల్ వుంటుందనీ అన్నారు. పరీక్షలని 17.12.74 నుంచి 18.1.75 కి మార్చారు. డైరెక్టరుగారి ఆర్డరు, జిల్లా అధికారుల ఆర్డరు ఒకరకంగా ఉండటం లేదు. రాష్ట్రం అంతా ఒకే మార్గం అనుసరించాలి.

ఎన్. వి. బసవయ్య, రేపల్లెతాలూకా, ఉపాధ్యాయుల సంఘం కార్యదర్శి, వెల్లటూరు, గు. జి.

శాసన నిర్మాతల కర్తవ్యము

ఆర్యా! కేరళలో జరిగిన చెప్పులు విసిరివేత, ఉత్తరప్రదేశ్‌లో జరిగినగలభా తమిళనాడులో ముష్టియుద్ధములు తలపడుటకు సిద్ధమగుట మొదలగు కార్యములను శాసన సభ్యులు శాసన సభలలో చేయుట చాల శోచనీయము. శాసన నిర్మాతలే శాసన సభలలో ముష్టియుద్ధాలకు దిగినప్పుడు దేశములో ఏమాదరము, ఏమి స్థయము ఏ విధమగాయుండును? చర్చలు జరిపి శాసనములను నిర్మించి ప్రజల మన స్సులను నిర్మూలించుటకు ప్రజల చేత ఎన్నికైనవారే ముష్టియుద్ధాలు చేయుట ఎప్పుడు దేశమునకు అపరిహార్యము ఎవరు నిర్మూలించాలి? నేను శాసన నిర్మాతలు ముష్టియుద్ధాలు చేయుటకు ప్రేరేపిస్తే పద్ధతులు, ప్రత్యక్షముగా చెప్పిన విషయాలు పలకరు నిజముకావని తలచుటయేగాక ప్రత్యక్షము చూపుటయే కారణమనిపిస్తున్నది. ముష్టియుద్ధాలకు శాసన కర్తలు దిగుట వలన సమస్యలను పరిష్కరించవలసిన కనీసధర్మాలు పాటించకపోగా వారి కర్తవ్యమును విస్మరించి దేశములో అంతరుధ్యమును ప్రబలించిన వారగుదురు. కాబట్టి శాసన నిర్మాతలు తమ కర్తవ్యమును గుర్తించి సమస్యలను చర్చల ద్వారానే పరిష్కారముచేసి భావి భారత పౌరులకు శాసన నిర్మాతలు ఆదర్శవంతులు కావలయునని కోరుచున్నాను.

కె. సుబ్రహ్మణ్యం సీనియర్ కామర్సు, ప్ర.జా. క., కోవెంకుంట్ల, క. జి.

ఉపసంహరించాలి

మహాశయా! డెల్టాభూములపై డ్రయినేజీపన్ను 6 సం.లకు ఒకేసారి విధిస్తూ లోగడ బిల్లు తెచ్చినారు. అప్పుడు దీనిని ఇంకా పొడిగించమని మంత్రులు హామీ యిచ్చియున్నారు. దానికి భిన్నముగా డ్రయినేజీపనులు పూర్తికాలేదను కారణమున మరియొక 5 సం.లు దానిని పొడిగించుటకు ప్రతిపాదించిరి. దీనికితోడు ఖర్చుల కింద యి. 1 కి 2రు.లు అదనముగా వసూలు చేయుటకు సంకల్పించినారు. నీటితీరువాను నూటికి 50 వంతులు పెంచుతూ గవర్నమెంటు రెవిన్యూకార్యదర్శి గజెట్‌లో ప్రకటన జేసి యుండిరి. మెట్టశిస్తునుగూడ పెంచిరి. భూమిశిస్తును 100 కి 50 వంతులు పెంచే ప్రతిపాదన సెలక్టు కమిటీలో ఉండగా ఒక పైపున వచ్చే నెల అసెంబ్లీ సమావేశపు తేదీ ప్రకటించియుండగా హఠాత్తుగా రైతులపై ఈ అదనపు భారముమోపుట అన్యాయము.

రైతులకు కావలసిన రసాయినిక ఎరువుల ధరలను నూటికి నూరు-పాళ్ళు పెంచినారు. ఆ ధరలకు కూడ రైతుకు కావలసిన దానిలో సగము కూడా అందించ లేకున్నారు. పురుగుల మందులు 3, 4 రెట్లు పెరిగినవి. ఉదా :— రూ. 23 అమ్మిన గమాక్సిన్ బస్తా రు. 70 లకు పైగా అమ్ముతున్నది. వ్యవసాయభర్చులు విపరీతముగా పెరిగినవి. రైతుకు కావలసిన నిత్యావసర వస్తువుల ధరలుపెచ్చుగా పెరిగినను ఆ ధరలకు కూడా దొరకుట లేదు. ధాన్యము ధర నిరుటిమీద 4రు.లు పెంచినందులకుగాను రైతులపై అదనపు లెవిని విధించి అని బలవంతముగావసూలు చేయుచున్నారు. ధాన్యము వర్షమునకు తడిసినదను నెపముతో ఆ ధరను కూడ యిచ్చుటకు సిల్లర్లు అంగీకరించుటలేదు. మొదటిసంట శిస్తుతో సమానముగా రెండవ పంట శిస్తు పెంచుట మరీ అన్యాయము.

ప్రత్తి మొదలగు వాణిజ్య పంటల సాగు ఖర్చు నిరుటిమీద 2,3 రెట్లు పెరిగినది. కాని ధర మాత్రము నిరుటి దానిలో సగము కూడ లేదు. ఆధరకు కూడ కొనువారులేరు. గవర్నమెంటుకూడ ముందుకు వచ్చుట లేదు. ఇక పోతే సాగుకు రైతులకు నిరుటి బాకీలే యింకా కొన్ని రంపనీలు యిస్తవలసియున్నవి. అగ్గువ ధర విపరీతముగా పెరిగినది. ఈ భారము మన్నరైతుపైన కూడ పడును.

గాన పై యిబ్బందులు దృష్ట్యా 12వ తేదీన ప్రకటించిన రెండు అర్డినెన్సులను విరమించవలసినదిగా ప్రభుత్వమును వేడుచున్నాను.

ఎట్టి కూటి వెంకటేశ్వరావు, కస్సీనరు గుంటూరు జిల్లా గ్రామీణప్రజాసమితి, లక్ష్మీపురం, 2వ రైసు, గుంటూరు—2.

ఒకే పేరు

నా నమ్మకం! ఇక లేని ప్రత్యేకతని సంతరించుకొనటానికి పూనుకొనటంనప్పుడు...

ఆర్. ఎ. కె. శాస్త్రి, 144 బి, లాయిడ్స్‌రోడ్, మద్రాసు.

కవరుల కొరత

ఆర్యా! గత నెలరోజులుగా మా తాలూకాలోని ఏ పోస్టాఫీసులో కూడా 25 పైసల కవరులు దొరకటంలేదు. బ్రాంచి పోస్టాఫీసు అయిన మా వూరు, హెడ్ పోస్టాఫీసు అయిన కోయిలకుంట్లలో కూడా కవరులు దొరకటంలేదు. కారణము పై నుంచి సన్నయిలేదట. కావున తపాలాధికారులు పరిస్థితిని గమనించ ప్రార్థన.

కె. ఎన్. ఎన్. ప్రసాదరెడ్డి, (2వ ఇంటర్) డాక్టర్ కె. అయ్యపురెడ్డి కనారుడు, గుళ్

ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ల జాబితాలు సవరించబడుతున్నాయి

ప్రస్తుతం వున్న వోటర్ల జాబితాల చిత్తు ముసాయిదా 1 జనవరి 1975 న ప్రకటించబడినది.

మీ పేరు వోటర్ల జాబితాలో ఉందో లేదో తనిఖీ చేయండి. లేనట్లయితే మీరు 21 సంవత్సరములు అంతకుమించి 1 జనవరి 1975 కు వయసు కలిగి ఉండి అర్హతలు ఉన్నట్లయితే వోటర్ల జాబితాలో మీరు పేరు నమోదు చేసుకొనుటకు అర్హులవుతారు.

జాబితాలో మీ పేరు లేనట్లయితే లేదా తప్పుగా ముద్రించబడి ఉంటే మీ నియోజకవర్గానికి చెందిన ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసరును (హైదరాబాదు, సికిందరాబాదు జంటనగరాలకు సంబంధించి డిప్యూటీ కమీషనరు, మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్, హైదరాబాద్ లేక అసిస్టెంట్ కమీషనరు మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్, సికిందరాబాద్ వారికి, స్థానిక నియోజకవర్గాలకు సంబంధించి రెవిన్యూడివిజనల్ ఆఫీసరు లేక తహసిల్దారులను వెంటనే సంప్రదించండి.

తేది 1—1—1975 నుండి ప్రతి ఇంటికి వెళ్లి వివరాలు సేకరించుటకు సిబ్బందిని నియమించే ఏర్పాట్లు కూడా జరిగినవి. ఎన్యుమరేటరు మీ గృహానికి వచ్చి మీ ఇంటిలో అర్హత గల వారి పేర్లను నమోదు చేసుకుని, నకలు ప్రతిని మీకు అందజేస్తారు. దానిని మీ వద్ద భద్రపర్చండి. ఎన్యుమరేషన్ సిబ్బందితో దయతో సహకరించండి.

కె. బి. లాల్,
చీఫ్ ఎలెక్టోరల్ ఆఫీసర్, ఆంధ్రప్రదేశ్.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనుల శాఖ

కృష్ణా గోదావరి మురుగుకాల్వల మరమ్మత్తు పథకము

టెండరు నోటీసు నెం. 8/74-75

నెంబరు 3591 యమ్ తేది 13—12—74

వేరువేరుగా సీలువేసిన టెండర్లు ఈ దిగువ మదహరించిన పనులను చేయుటకు సరియైన తరగతియందు నమోదుకాబడిన కాంట్రాక్టరులనుండి, సూపరింటెండింగు ఇంజనీరు, ప్రజాపనులశాఖ, స్పెషలు డ్రయినేజిసర్కిల్, ఏలూరు, ప.గో.జిల్లా వారి కార్యాలయములో 16—1—75 తేది మధ్యాహ్నము 3.00గంటలవరకు తీసుకొనబడును. టెండర్లు ఆదేరోజున మధ్యాహ్నము 3—30 గంటలకు నదరు టెండరుదార్లుగాని, లేక వారి అనుమతిపొందిన ప్రతినిధుల సమక్షములోగాని తెరువబడును.

వ.నెం.	పని వివరము	ప్రథమధరావత్తుసొమ్ము చలానులేక బ్యాంకు డిమాండు డ్రాఫ్టు	బ్యాంకు గ్యారంటీ	కాంట్రాక్టు ఫారము	పని పూర్తి చేయు కాలము	టెండరు షెడ్యూలు ధరలమొత్తముపై పన్నుతోసహా (తిరిగివ్వబడదు)
1.	ఉప్పుటేరు స్ట్రైట్ కట్ కి.మీ 4.20 నుండి 4.30 వరకు కూలీం చేత (—)1.0 మీ. లెవలు వరకు మట్టినిచే యుట.	రు.లు 4200	రు.లు 2800	ఎల్.ఎస్.	4 నెలలు	రూ.పై. 20.85
2.	సరిపల్లి మురుగు కాలువ కి.మీ. (—) 0.80 నుండి 4.40 వరకు మరమ్మతు చేయుట.	1035	690	ఎల్.ఎస్.	3½నెలలు	20.85
3.	—డిటో— కి.మీ4.40 నుండి 7.46 వరకు మరమ్మతు చేయుట.	1080	720	ఎల్.ఎస్.	3½నెలలు	20.85

1. టెండర్లు సీలువేసిన కవర్లలో ఉంచి, కాంట్రాక్టరు పేరు, పనివివరము, కవరుపై వ్రాసి సూపరింటెండింగు ఇంజనీరు, స్పెషలు డ్రయినేజిసర్కిలు, ఏలూరు, ప.గో.జిల్లా, ఆంధ్రప్రదేశ్ అనువిరునామాకు పంపవలయును.
2. టెండరు షెడ్యూల్ల కొరకు ధరఖాస్తులు తీసుకొనుటకు ఆఖరుతేది 8—1—75.
3. టెండరు షెడ్యూలు ఖరీదు ట్రజరీలో "882పి.డబ్ల్యు.డి. రెమిటెన్స్—పి.డబ్ల్యు.III ఆథర్ రెమిటెన్సెస్ "ఎగ్జిక్యూటివ్ యింజనీరు, ప్రజారోగ్యంరాష్ట్ర, డ్రయినేజి డివిజను (న్యూ) భీమవరం, ప.గో. జిల్లా వారిఖాతాకు అయిదుముప్పయి, మరియు రెండు, మూడు అయిదుమందులకు, ఎగ్జిక్యూటివ్ యింజనీరు ప్రజారోగ్యం, డ్రయినేజిడివిజను—నెం.II భీమవరం, ప.గో.జిల్లావారి ఖాతాకు టెండరు షెడ్యూల్ల ఖరీదుకొరకు ఒకటి, టెండరు షెడ్యూల్ల కొరకు పంపుదరఖాస్తులకు ఒకటి సంబంధపడిన తరగతి కాంట్రాక్టరుగా నమోదు అయినది తెలుపుచు, నమోదు సర్టిఫికేటు కూడ ధరఖాస్తులకు జతపర్చవలెను.
4. టెండరు షెడ్యూల్లు, సూపరింటెండింగు యింజనీరు, ప్రజారోగ్యం, స్పెషల్ డ్రయినేజి సర్కిల్, ఏలూరు, ప.గో.జిల్లా వారికార్యాలయములలో 8—1—75 తేది నుండి 10—1—75 తేదివరకు ఆఫీసు పనివేళలకాలములో స్వయముగా పొందవచ్చును.
5. సదరు సూపరింటెండింగు యింజనీరువారు, ఎట్టివారణము చూపకయే ఏ టెండరు నైనను, లేక అన్ని టెండర్లను తిరస్కరించుటకు హక్కుకలిగియున్నారు.

(సం) కె. జగన్నాధరావు,
సూపరింటెండింగు యింజనీరు,
స్పెషల్ డ్రయినేజి సర్కిలు, ఏలూరు, ప. గో. జిల్లా.

తేది 13—12—74

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.

యువజన కాంగ్రెసు వాదుల కృతనిశ్చయం

న్యూఢిల్లీ, జనవరి 2 : దేశంలో సాంఘిక పరివర్తనం సాధించడానికి చేయదగిన కార్యక్రమాన్ని కర్తవ్యాన్ని సూచించే ఒక తీర్మానాన్ని, ఒకప్రకటనను నిన్న ఇక్కడ యువజన కాంగ్రెసువాదులు జాతీయ సదస్సులో ఆమోదించారు.

రెండు పత్రాలనూ న్యాయవాదులు, వైద్యులు, అధ్యాపకులు, గ్రామీణ, సాంఘిక కార్యకర్తలూ, మహిళలు సమావేశంలో చర్చ చేయటం జరిగింది.

మితవాద అభ్యుదయ నిరోధకశక్తులను ప్రతిఘటించడం, తమ ముందువున్న ముఖ్య కర్తవ్యం అని వొక్కి చెప్పబడింది.

దేశం అన్ని ప్రాంతాల నుంచీ సుమారు 5 వందల మంది ప్రతినిధులు హాజరైనారు. దేశ ఆర్థిక పునర్నిర్మాణంలో శ్రీమతి ఇందిరా గాంధీకి తమ పూర్తిమద్దతును వారు బాసట చేశారు.

అంగబలాన్ని పూర్తిగా వినియోగించుకోవాలి

—ఒరిస్సా గవర్నర్ సలహా

హైదరాబాదు, జనవరి 2 : దేశ సమస్యలు సవాల్‌గా తీసుకుని ఎదుర్కోవాలనియువజనులు ఒరిస్సా గవర్నర్ శ్రీ అక్బర్‌ఆలీఖాన్ విజ్ఞప్తి చేశారు.

శ్రీ ఖాన్ నిన్న ఇక్కడ 35వ అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేస్తూ స్వయం ఉపాధికల్పనకు సంబంధించిన సమాచారం అన్ని విశ్వవిద్యాలయాలలోని విద్యార్థులకు అందుబాటులో ఉండాలని కోరారు. దేశంలోని అంగబలాన్ని పూర్తిగా వినియోగించుకోవలసి ఉన్నదని కూడా ఆయన అన్నారు.

రాష్ట్ర సమ్యుక్తమంత్రి శ్రీ జలగం వెంగళరావు అధ్యక్షత వహించారు.

రవాణా శాఖామంత్రి, ప్రదర్శన నిర్వాహక సంఘం అధ్యక్షుడు అయిన శ్రీ జె. చొక్కారావు స్వాగతం చెప్పుతూ, పరిశ్రమలు గంగా ప్రదేశ్ వెనుకబడి ఉన్నవన్నారు. శ్రీ వెంగళరావు సూచనలిచ్చినట్లే రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి ఒకటి వాతావరణం సృష్టించబడింది, అనేక కొత్త పరిశ్రమలు నెలకొల్పబడుతున్నాయనీ ఆయన చెప్పారు.

ప్రదర్శనకై వచ్చే రాబడితో అధ్యాపక, ఇతర సభ్యులకై ఇంటస్థలము రు 40 లక్షలు ఇచ్చి వెళ్ళడం జరిగిందంటూ, పదివేలమంది విద్యార్థులతో, ఆరుడిగ్రీ కాలేజీలు, మూడు పాలిటెక్నిక్‌లు నిర్వహింపబడుతున్నాయనీ, వ్యవసాయ సిద్ధతులపై శిక్షణ ఇచ్చే గ్రామీణాభివృద్ధి సంస్థను, ఒక ధర్మ ఆసుపత్రిని కూడా నిర్వహిస్తున్నామనీ చెప్పారు.

ఈ ప్రదర్శన ప్రారంభించబడిన 1938లో పందొమ్మిదిన్నర్ ఉన్నాయనీ, ఇప్పుడు 1500 స్టాల్స్ ఉన్నాయనీ, రు 5 కోట్లకుపైగా వ్యాపారం సాగుతున్నదనీ పేర్కొన్నారు. యువకులలోను, పారిశ్రామికవేత్తలలోను, కొత్త విషయాలను కనుగొనే ఉత్సాహాన్నిరేకెత్తించడానికి అవార్డులను ఇవ్వడం ద్వారా ప్రోత్సాహ పథకాలను అమలు చేస్తున్నట్లు కూడా శ్రీ చొక్కారావు తెలిపారు.

భూసంస్కరణలు : మహిళామహాసభ విజ్ఞప్తి

గుంటూరు, జనవరి 2 : 25 సంవత్సరాలుగా ఆంధ్ర మహాసభ శాంతియుత పోరాటం పద్ధతులు ద్వారా సాంఘిక న్యాయాన్ని సాధించడానికి దీక్ష వహించాలని అఖిలభారత మహిళా మహాసభ రెండోరోజు మహాసభకు విజ్ఞప్తి చేసింది.

మహాసభ సర్వసభ్య సమావేశం శ్రీమతి లక్ష్మీ కుమారమాయ్యా అధ్యక్షతన ఇక్కడ జరిగింది. పలు తీర్మానాలను సభవారు ఆమోదించారు. అంతర్జాతీయ మహిళా వార్షికోత్సవాల సమయంలో ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధికి "ప్రపంచంలోనిగొప్ప మహిళగా" అత్యున్నత మయిన అవార్డు యివ్వాలని సభవారు తీర్మానించారు. మహాసభ శాఖలు భారతీయ లలితకళల గురించి ఉపన్యాసాలు, ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని మహాసభ సూచించింది. రావణలీల వంటి అవాంచనీయ కార్యకలాపాల పట్ల మహాసభ ఆందోళన వెలిబుచ్చింది. స్త్రీల వారసత్వపు హక్కులను హరిస్తున్న భూసంస్కరణల అమలు పట్ల కూడా మహాసభ ఆందోళన ప్రకటించింది. అన్యాయాలను నివారించిన తరువాత వచ్చే ప్రణాళికా కాలంలో ఈ భూసంస్కరణలను అమలు జరపదగునని మహాసభ విజ్ఞప్తి చేసింది. శాసనసభలలో మహిళలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని కూడా మహాసభ అభ్యర్థించింది. (స్వ. వి.)

అర్హతలు లేనివారికి ఇంటర్ పరీక్షల పని : జూనియర్ లెక్చరర్ల విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 2 : ఇంటర్మీడియెట్ పరీక్షాపత్రాల స్పాట్ వాల్యుయేషన్ సందర్భంగా మొన్న ఇక్కడ జూనియర్ లెక్చరర్లు నగర జూనియర్ లెక్చరర్ల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. రఘుపతిరావు అధ్యక్షతను సమావేశమయ్యారు. ఇంటర్మీడియెట్‌కు పాఠాలు చెప్పనివారిని, అర్హతలేనివారిని పరీక్షపత్రాలను దిద్దడానికి నియమించారని, ఇందువల్ల విద్యార్థుల ప్రతిభ మదింపు దెబ్బతిన గలదని ఈ సమావేశంలో పలువురు పేర్కొన్నారు. ఇంటర్ పరీక్షలకు, స్పాట్ వాల్యుయేషన్‌కు సంబంధించిన పనులకన్నిటికీ జూనియర్ లెక్చరర్స్‌కు మాత్రమే ప్రాధాన్యం ఇవ్వాలని తీర్మానించారు.

ఇంటర్ తరగతులకు వారానికి పదిగంటలు పాఠాలుచెప్పే లెక్చరర్లను, ఐదుగంటలుపాఠాలు చెప్పే ప్రిన్సిపాల్స్‌ను మాత్రం పరీక్షాపత్రాలను దిద్దడానికి తీసుకోవాలనీ, అప్పుడుమదింపు విషయంలో న్యాయం జరుగగలదనీ పేర్కొన్నారు. టి. ఏ., డి. ఏ.లు ఇవ్వడంలో వ్యత్యాసాలను తొలగించి, అందరూ ఒకేవని చేస్తున్నందున వీటిని అందరికీ ఒకేవిధంగా ఇవ్వాలని కోరారు. 'బయటి నుంచి వచ్చేవారికి మొదటి తరగతి ప్రయాణభత్యం, రోజుకు రు 15 భత్యం, నగరంలోని వారికి రోజుకు రు 6భత్యం ఇవ్వాలని సూచించారు.

రాష్ట్ర సంఘాధ్యక్షుడు శ్రీ టి. లోకేశ్వరరావు వేతననిర్ణాయక కమీషనర్‌కు సంఘం చేసిన ప్రతిపాదనలను వివరించారు. కార్యదర్శి శ్రీ ఎ. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సర్వీసు సమస్యలను గురించి విద్యామంత్రి వద్దకు రాయబారం వెళ్ళనున్నట్లు తెలిపారు.

సిమెంటు అధికోత్పత్తి : దక్షిణాది కర్మాగారాలకు కేంద్రమంత్రి కొత్తసూచన

మద్రాసు, జనవరి 2 : ఎగుమతి చేయటానికై మరో 10 లక్షల టన్నుల సిమెంటును దక్షిణ భారత్‌లోగల సిమెంటు కర్మాగారాలు ఉత్పత్తి చేసినట్లయితే కర్మాగారాలకు అవసరమైన ఫర్నేస్ నూనెను తాము సమకూర్చగలమని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ టి. ఎ. పాయ్ నిన్న ఇచ్చట సిమెంటు పరిశ్రమకు హామీ యిచ్చారు.

ఈ విషయాన్ని ఆయన నిన్న విలేఖరులకు తెలుపుతూ, అంతర్జాతీయ మార్కెటులో ఫర్నేస్ నూనె ధర సిమెంటుధరలో 10వ వంతు వున్నదని వివరించారు.

కారుల ధరలపై కంట్రోలు తొలగింపుపై విలేఖరులుచేసిన ఒక ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ, ఉత్పత్తిని నిరోధించవలసిన అవసరం లేదని అన్నారు. స్టాండర్డ్ కార్ల సంస్థ చిన్న చిన్న బస్సులను ఉత్పత్తిచేసిన ప్రభుత్వం అభ్యంతర పెట్టలేదని గూడా మంత్రి అన్నారు.

కేంద్ర మంత్రి శ్రీ పాయ్ నిన్న తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధిని కలుసుకుని సిమెంటు కర్మాగారాలపైగల 40 శాతం విద్యుత్ కోతను తొలగించవలసిందిగా కోరారు. ఈ విధంగా కోతను తొలగించిన ఫలితంగా ఉత్పత్తి అయ్యే అదనపు సిమెంటును తమిళనాడు కేరళలు పంచుకొనవచ్చునని గూడా ఆయన సూచించారు.

ఈ సూచనకు శ్రీ కరుణానిధి అంగీకారం తెలిపి, తాము కేరళ ప్రభుత్వంతో మాట్లాడగలమని తెలిపారు.

—:o:—

స్వేచ్ఛా విఫణి చక్కెర టారిఫ్ విలువ మారదు

న్యూఢిల్లీ, జనవరి 2 : స్వేచ్ఛా విపణిలో విక్రయించే పంచదార టారిఫ్ విలువను మార్చరాదని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పుడు యీ టారిఫ్ విలువ క్వింటాలుకు 360 రూపాయలుగా వుంది. కేంద్రం విక్రయాన్ని మొన్న ప్రకటించినప్పుడు ఈ విలువ 350 రూపాయలని పొరపాటున పేర్కొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీకి శాశ్వతమైన ప్రభుత్వపంపిణీవ్యవస్థ : ఐ.ఎన్.టి.యు.సి. విజ్ఞప్తి

బొంబాయి, జనవరి 1: అన్ని నిత్యావసర వస్తువుల పంపిణీకి శాశ్వతమైన కట్టుదిట్టమైన ప్రభుత్వపంపిణీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని భారత జాతీయ ట్రేడ్‌యూనియన్ (ఐ. ఎన్. టి. యు. సి.) విజ్ఞప్తి చేసింది.

ఆర్థిక పరిస్థితి పై ఐ.ఎన్.టి.యు.సి. సాధారణ సమితి మొన్న ఆమోదించిన ఎనిమిది అంశాల ప్రకటనను విడుదల చేశారు. గోధుమ టోకు వ్యాపారాన్ని స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం గతంలో చేసుకున్న నిర్ణయం పంపిణీ వ్యవస్థను మెరుగు పరచడానికి తీసుకున్న నిర్ణయమని ఐ. ఎన్. టి. యు. సి. కి విశ్వాసం కలిగినట్లు ఆ ప్రకటన పేర్కొన్నది.

అయినప్పటికీ ఆదిలో కలిగిన తనుభవం అంత ఆనందదాయకంగా లేక పోవడంవల్ల ప్రభుత్వం ఆ చర్యను విరమించుకున్నదనీ, ఇప్పుడు బియ్యం టోకు వ్యాపారాన్ని స్వాధీనం చేసుకొనడానికి మొగ్గుకాడుతున్నదనీ ఆ ప్రకటన వివరించింది.

"కోట్లాది జనం దుర్భర దారిద్ర్యాన్ని అనుభవిస్తున్న దేశంలో కట్టుదిట్టమైన ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ శాశ్వత ప్రాతిపదిక పై ఏర్పాటు అవుతే తప్ప మన సమాజం పునాదులే కదలి పోతాయి" అని ఆ ప్రకటన హెచ్చరిక చేసింది.

ఆదాయాలలోనూ, వేతనాలలోనూ అన్యాయమైన వ్యత్యాసాలను తొలగించి వేతనాల స్థాయిలలో కొంత సామ్యతను సాధించడానికి, ధరలను నిలకడగా ఉంచడానికి ఆదాయాల, వేతనాల, ధరల జాతీయ స్థాయి సంఘాన్ని ఒకటి ఏర్పాటు చేయాలని సాధారణ సమితి ఈ సందర్భంలో విజ్ఞప్తి చేసింది.

ఆ సంఘంలో వేతనాలు, ఆదాయాలు, ధరల కు సంబంధించి ప్రత్యేక విభాగాలు ఉండాలనీ, వేతనాలకు సంబంధించిన అన్ని కాంట్రాక్టులను, ఒప్పందాలను, అవార్డులను, పరిష్కారాలను, ఆదాయాలను, ధరలను, ప్రత్యేకించి నిత్యావసర వస్తువుల ధరలను సర్వవేళ్లించి, సరి దిద్దే అధికారం ఆ సంఘానికి ఉండాలనీ ప్రకటన సూచించింది.

పంపిణీ వ్యవస్థను సమూలంగా మారిస్తే లప్స, బ్లాక్‌మార్కెటింగు, కల్తీ కొనసాగక తప్పదని సాధారణ మండలి అభిప్రాయపడింది.

ప్రజలకు, ప్రత్యేకించి బలహీన వర్గాల వారికి నిత్యావసర వస్తువులను సరసమైన ధరలకు లభింప జేసేందుకు దేశవ్యాప్తంగా చౌక, రేషన్ దుకాణాలను నెలకొల్పాలనీ, ఆ దుకాణాలకు అవిచ్ఛిన్నంగా నిత్యావసర వస్తువులను సరఫరా చేయాలనీ సాధారణ సమితి సూచించింది.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్

న్యూఢిల్లీ, జనవరి 2 : ఇక్కడి బోట్‌క్లబ్ వద్ద రేపు సాయంకాలం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల బహిరంగ సభలో సర్వోదయనాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయన్ ప్రసంగించగలరని, ఆయనకు సన్నిహితమైన వర్గాలవారు నిన్న తెలియ జేశారు.

శ్రీ నారాయన్, పాట్నాసుంచి నిన్న ఇక్కడికి చేరుకున్నారు.

సోషలిస్టు జాతీయ సభలో అల్లరి : అధ్యక్షునిపై ఆరోపణలు : ఫెర్నాండెజ్ వాకౌట్

కోజికోడ్, జనవరి 2 : కాజికోడ్‌లో నిన్న సాయంత్రం జరిగిన సోషలిస్టు పార్టీ జాతీయ సమావేశంలో కేరళ ప్రతినిధులు కొందరు ప్రసంగిస్తూ పార్టీ అధ్యక్షుడు శ్రీ ఫెర్నాండెజ్ నాయకుడు శ్రీ లిమాయే పార్టీ జాతీయ మండలికి జరిగే ఎన్నికలలో జోక్యం చేసుకుంటున్నారని ఆరోపించినప్పుడు సమావేశంలో గందరగోళం జరిగింది.

ఒక దశలో పార్టీ అధ్యక్షస్థానంనుండి శ్రీ ఫెర్నాండెజ్ కోపంతో లేచిపోవటం కనిపించింది. నాయకులపై చేసిన ఆరోపణలకు తీవ్ర నిరసన తెలుపుతూ కొందరు ప్రతినిధులు వేదికపైకి పరుగుపెట్టడంగూడ కనిపించింది.

ప్రతినిధులకు తమపై విశ్వాసం లేకపోతే తాము అధ్యక్షస్థానంలో వుండటం అనవసరమని చెబుతూ శ్రీ ఫెర్నాండెజ్ సమావేశం నుండి నిష్క్రమించారు. అయితే శ్రీ రామచంద్ర వారితో సహా పలువురు సీనియర్ నాయకులు శ్రీ ఫెర్నాండెజ్‌ను కలుసుకుని సర్దిచెప్పి ఎలాగైతేనేం తిరిగి ఆయనను అధ్యక్ష స్థానాన్ని అలంకరింపచేశారు.

త్రిచూర్ ప్రతినిధి శ్రీ జనార్దన్ ప్రసంగిస్తూ జాతీయ మండలికి పేర్ల జాబితా నొకదానిని గూర్చి శ్రీ ఫెర్నాండెజ్, శ్రీ లిమాయే ప్రచారం చేస్తున్నారనీ, యీ కారణంగా శ్రీ ఫెర్నాండెజ్ పార్టీ అధ్యక్షుడుగా వుండతగదని ఆరోపించటంతో సమావేశంలో అల్లరి ప్రారంభమైంది.

ఈ ఆరోపణను శ్రీ ఫెర్నాండెజ్ ఖండించినప్పటికీ శ్రీ జనార్దన్ తన చేతులో గల కొన్ని కాగితాలను బల్లపైకి విసిరివేయటం కనిపించింది. దీంతో సభలో కేకలు, ప్రతికేకల ప్రారంభమయ్యాయి. తన ప్రవర్తనకు శ్రీ జనార్దన్ క్షమాపణ చెప్పుకోవాలని పలువురు ప్రతినిధులు పట్టుబట్టారు.

శ్రీ జనార్దన్ ఆ తరువాత తమ ప్రవర్తనకు క్షమాపణ చెప్పారు.

జాతీయ మండలిలోని 29 స్థానాలకు 64 మంది పోటీ చేస్తున్నారు.


విజయవాడ లైఫ్ ఇన్‌స్టిట్యూట్ హాలులో
ఓ. పి. అగర్‌వాల్
ఇంద్రజాల ప్రదర్శన
ఆఖరి రోజు. మధ్యాహ్నం 3, సా.6—30
13—1—75 నుండి
ఏలూరులో Y.M.H.A. హాలులో

రేపే విడుదల!
విజయవాడలో అప్సర A/c పైజాగ్ ..... సంగీత A/c గుంటూరు ..... విజయలక్ష్మి
స్త్రీలలో సెక్స్ ఎక్కడ వుంటుంది? చూడండి—
పోర్నోకథలు
దర్శకత్వం BR ఇషారా
నిర్మాతలు రఘుప్రసాద్ & జిలాక్ష
శిక్షార్హులు





డెట్ ఉతికే బిళ్ల
సబ్బు కంటె 1¼ రెట్లు ఎక్కువ శక్తివంతమైనది ఉప్పు నీళ్లలో కూడ

డెట్ ఉతికే పౌడరు
ఎంచుకొందుకు వీలుగా ఎన్నో సైజుల ప్యాకులు. మీరు చేయవలసినదంతా బట్టలను తడిపి జాడించడమేను. మీ చేతులను మృదువుగా కూడ ఉంచుతుంది.

ఎన్—డెట్
మరకలను తొలగించే ఎన్‌జైమ్ ఉతికే పౌడరు. గుణకరమైనది కాని హాని చెయ్యదు.



ఇదివరకు ఎన్నడూలేనంత తెల్లదనము—డెట్ ఉత్తమ తయారు

గులాబీ పువ్వు ఎంత అందంగా వున్నాదాని కొమ్మకు ముళ్లు ఉండటం సహజం
ఆముళ్లను తొలగించి గులాబీలను మాత్రమే పూయించాలనుకోవడం వ్యర్థం—
ఈఅక్షర రూపానికి దృశ్యరూపమే—

ఒకరోజు గుర్రప్పందెంలో లక్షరూపాయలు నెగ్గితే అదృష్టవంతుడంటారు.
అదేవ్యక్తికి మర్నాడు లక్షరూపాయలు పోతే దురదృష్టవంతుడంటారు.
మళ్ళీ ఆవ్యక్తికే లక్షరూపాయలు వస్తే అదృష్టవంతుడంటారు. దేవుడి మొహం
చూస్తే అంతా మంచి జరుగుతుందనేగా నూటికి తొంభైయి మంది తెల్లవారి
లేవగానే దేవుడి మొహం చూస్తారు. చూసినవారందరికీ మంచే జరుగుతుందా-
ఒకవేళ చెడు జరిగితే దేవుడు దురదృష్టవంతుడా?
ఈ అదృష్టాలు, దురదృష్టాలు కేవలం మనం కల్పించుకున్నవి.
ఈ రాధ రాజు దృష్టిలో పెళ్ళికూతురు కాని ధర్మరాజు దృష్టిలో
విధవ. ఎందుకని, ఎవరి ఆలోచనలు వారివి.

3వ.వారం 3వ.వారం 3వ.వారం 3వ.వారం 3వ.వారం 3వ.వారం 3వ.వారం

3వ.వారం 3వ.వారం 3వ.వారం 3వ.వారం 3వ.వారం 3వ.వారం 3వ.వారం